సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 281 పేజీలు: 8 శనివారం 22 -2-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606



# మెయిన్స్ పరీక్షను ఆపేయండి

- మెయిన్స్ పరీక్షను ఆపేయండి
- గ్రూప్-2 కేసులో సింగిల్ జడ్జి ఉత్తర్వులపై
- ధర్మాసనం ముందు అప్పీలు
- రోస్టర్‌లో మార్పుల తర్వాతే పరీక్ష పెట్టాలి
- హైదరాబాద్‌లో గ్రూపు-2 అభ్యర్థుల ఆందోళన

అమరావతి: గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను నిలుపుదల చేసేందుకు నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టు ధర్మాసనం వద్ద అప్పీలు దాఖలైంది. విశాఖకు చెందిన ఎం.పార్థసారథి ఈ అప్పీల్ వేశారు. గ్రూప్-2 పోస్టుల భర్తీకోసం 2023 డిసెంబరు 7న ఏపీపీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్ సుప్రీంకోర్టు తీర్పు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 77కి విరుద్ధంగా ఉందనే విషయాన్ని సింగిల్ జడ్జి విస్మరించారని అప్పీల్‌లో పేర్కొన్నారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించి, 23న జరగనున్న గ్రూపు-2 మెయిన్స్ పరీక్షను నిలుపుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కాగా, రోస్టర్ విధానంలో మార్పులు చేసేవరకు గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించవద్దని డిమాండ్ చేస్తూ అభ్యర్థులు హైదరాబాద్ అశోక్‌నగర్‌లోని పలు కోచింగ్ సెంటర్ల వద్ద రోడ్డుపై బైఠాయించారు. జీవో 77 ప్రకారం రోస్టర్‌ను సరిచేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. కాగా, గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష వాయిదా వేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

- మిగతా 2వ పేజీలో

## 12 ఏళ్ల మోదీ పాలన, పదేళ్ల కేసీఆర్ పాలన..

# 12 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చిద్దాం..

- 'ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన'లో బీజేపీ, బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ సవాల్
- బండి సంజయ్, కిషన్‌రెడ్డి, కేసీఆర్, కేటీఆర్, హరీశ్.. ఎవరొస్తారో చెప్పండి..మీ బంట్లు, బంట్రోతులు ఎవరిని పంపుతారో తేల్చుకోండి
- కళ్లలో నిప్పులు, కడుపులో కత్తులతో పంచాయితీ పెడుతున్నారు.. పాలమూరు జిల్లా ప్రాజెక్టులను ఎండబెట్టిన పాపం బీఆర్ఎస్‌దే..
- ప్రగతిభవన్‌లో 'రాయలసీమ ప్రాజెక్టు పథకం పన్ని ద్రోహం చేశారు..తాము విజయవంతంగా కులగణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టామన్న సీఎం
- నారాయణపేట జిల్లాలో మెడికల్ కళాశాల, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ప్రారంభం

నారాయణపేట: దేశంలో 12 ఏళ్ల మోదీ పాలన, రాష్ట్రంలో పదేళ్ల కేసీఆర్ పాలన.. 12 నెలల కాంగ్రెస్ పాలనపై తనతో బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్‌లకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి(%=వఝుత్ష్ర =వ౧౧ఎ%) సవాల్ విసిరారు. బీజేపీ నుంచి కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు.. ఎవరు వస్తారో, ఎక్కడికి వస్తారో చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ గల్లంతు అయిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులు కూడా దొరకని దుస్థితిలో ఉందని సీఎం విమర్శించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా అప్పక్‌పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం రేవంత్ భూమి పూజ నిర్వహించారు. అనంతరం మెడికల్ కళాశాల, నర్సింగ్, పారామెడికల్ కళాశాలలకు ప్రారంబోత్సవం చేశారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా పెట్రోల్ బంక్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన 'ప్రజా పాలన%-% ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం రేవంత్ మాట్లాడారు.

- మిగతా 2వ పేజీలో





## మణిపూర్‌లో ఏం జరిగిందో మీకు తెలుసు!

- మైతేయిల కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పు అల్లర్లకు దారితీసింది
- తెలంగాణ ఆరె కటిక సంఘం పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- జాతీయ స్థాయిలో ఎస్సీ హోదా కల్పించాలన్న ఆరె కటిక సంఘం పిటిషన్‌పై విచారణకు నో

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఆరె కటిక (ఖటిక్) కులస్తులను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. మణిపూర్‌లో జరిగిన అల్లర్లను ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం

- మిగతా 2వ పేజీలో




# విజనరీ నాయకులు కావాలి

- 'సోల్' సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు
- అన్ని రంగాల్లో గ్లోబల్ లీడర్ల అవసరం నేడు ఎంతో ఉంది
- సమర్థ నాయకత్వంతో దేశాభివృద్ధి సాధ్యం
- 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు మానవ వనరుల నిర్మాణం కీలకం

# అబద్ధాలతో ఐదేళ్లు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు

- అప్పులు చేసి..రాష్ట్రాన్ని దివాళా తీయించారు
- మిర్చి ధరలపై గ్గోలు పెట్టడం దారుణం
- జన్ తీరుపై మండిపడ్డ మంత్రి అచ్చన్న

శ్రీకాకుళయా జగన్ ఐదేళ్ల పాలనతో రాష్ట్రం భ్రష్టు పట్టిపోయిందని, అప్పుల కుప్పగా మారిందని, తప్పుడు హామీలతో 2019లో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవస్థలు అన్నింటినీ నాశనం చేసి... రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టారని విమర్శించారు. ఇలాంటి నాయకుడు ఉంటే రాష్ట్రం బాగుపడదని.. ప్రజలు ఎన్డీయే ప్రభుత్వానికి పట్టం కట్టారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతోందని చెప్పారు. అనుభవజ్ఞులు కాబట్టే చంద్రబాబు పాలన చేయగలుగుతున్నారని అన్నారు.





## ఏపీ కేడర్‌కు ముగ్గురు ఐపీఎస్‌లు

హైదరాబాద్: ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్న ముగ్గురు ఐపీఎస్ అధికారులను వారి హోం కేడర్ అయిన ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది. సీనియర్ ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతిలను వెంటనే తెలంగాణ కేడర్ నుంచి రిలీవ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. అంజనీకుమార్ తెలంగాణ రోడ్ సేఫ్టీ అథారిటీ డీజీగా, అభిలాష బిస్త్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా, ట్రైనింగ్స్ డీజీగా పనిచేస్తున్నారు. అభిషేక్ మహంతి కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇంతకుముందే



# మెయిన్స్ పరీక్షను ఆపేయండి

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షల తర్వాత అభ్యర్థుల నుంచి ప్రాధాన్యతలు గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష అనంతరం అభ్యర్థుల నుంచి మరోసారి పోస్టుల ప్రాధాన్యతలు తీసుకుంటారని ఏపీపీఎస్సీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా రూపొందించే ముందు ఈ ప్రక్రియ చేపడతామని పేర్కొంది. పోస్టులు, జోన్‌లపై అభ్యర్థులు ప్రాధాన్యతలు ఇవ్వాల్సి ఉంటుంది.

**అభ్యర్థులతో చర్చించండి: షర్మిల**

రోస్టర్ విధానంలో తప్పులపై ఆందోళన చేస్తున్న గ్రూప్-2 మెయిన్ అభ్యర్థులతో ప్రభుత్వం చర్చించి సమస్యను పరిష్కరించాలని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. రోస్టర్‌లో తప్పులను సవరించాలని శుక్రవారం 'ఎక్స్' వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. రోస్టర్‌లో తప్పులు దొర్లాయని న్యాయస్థానంలో అడ్వకేట్ జనరల్ అంగీకరించారని గుర్తుచేశారు.

**చర్యలు తీసుకుంటాం: మంత్రి లోకేశ్**

గ్రూప్-2 అభ్యర్థులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. 'పరీక్షలు వాయిదా వేయాలని గ్రూప్-2 అభ్యర్థుల నుంచి అనేక వినతులు వచ్చాయి. వారి ఆవేదనను అర్థం చేసుకోగలను. మా న్యాయ బృందాలతో చర్చించి, సమస్య పరిష్కారానికి ఉన్న అన్ని మార్గాల ద్వారా చర్యలు చేపడతాం' అని మంత్రి పేర్కొన్నారు.

# విజనరీ నాయకులు కావాలి



న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను పరిష్కరించేలా నేడు అన్ని రంగాల్లో ప్రపంచస్థాయి నాయకులు రావాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రయోజనాలను, అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనిచేసే అత్యుత్తమ నాయకులు సమాజానికి కావాలని అన్నారు. శుక్రవారం ఢిల్లీలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్(సోల్) సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో ఉత్సాహవంతులైన సారథుల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో సోల్ లాంటి సంస్థలు గేమ్‌ఛేంజర్ అవుతాయని వ్యాఖ్యానించారు. వేర్వేరు రంగాల్లో అంతర్జాతీయ స్థాయి ఆలోచనా దృక్పథంతో వ్యవహరిస్తూ స్థానికంగా అభివృద్ధికి పాటుపడే నేతలు తయారు కావాలని పిలుపునిచ్చారు. నేడు మన దేశం 'గ్లోబల్ పవర్‌హౌస్'గా ఎదుగుతోందని, ఈ నేపథ్యంలో భారతీయ దార్శనికతను ప్రతిబింబించే నాయకత్వం అవసరం చాలా ఉందని పేర్కొన్నారు. దేశానికి విజనరీ నాయకులు కావాలని వివరించారు. కీలక రంగాల్లో దేశం మరింత వేగంగా ముందుకు పరుగెత్తాలని, సమర్థ నాయకత్వం వల్లే అది సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. సోల్ లాంటి సంస్థల అవసరం నేడు ఎంతో ఉందన్నారు.

గ్లోబల్ అప్రోచ్, లోకల్ మైండ్‌సెట్'కలిసిన నాయకులు సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంలో, సంక్షోభాలను పరిష్కరించడంలో, భవిష్యత్తు పట్ల సరైన ఆలోచనలు చేయడంలో సమర్థులైన వ్యక్తులను దేశం కోరుకుంటోందని పేర్కొన్నారు. భవిష్యత్ నాయకత్వం కేవలం రాజకీయ అధికారానికే పరిమితం కావొద్దని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్లు, వేదికలపై మన దేశం పోటీ పడాలంటే అంతర్జాతీయ పరిణామాలపై పూర్తి అవగాహన కలిగిన నాయకులు కావాలన్నారు. డీప్%-%టెక్, అంతరిక్షం, బయోటెక్, పునరుత్పాదక ఇంధనం వంటి ఆధునిక రంగాలతోపాటు క్రీడలు, వ్యవసాయం, తయారీ, సామాజిక సేవ వంటి రంగాల్లో నాయకత్వాన్ని సిద్ధం చేసుకోవాలని ఉద్ఘాటించారు. **ఆ స్ఫూర్తిని**

**మననం చేసుకోవాలి**

అన్ని రంగాల్లో అత్యున్నత ఫలితాలు సాధించాలని కేవలం కోరుకుంటే సరిపోదని, ఆచరణలో సాధించి చూపాలని ప్రధానమంత్రి తేల్చిచెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన సంస్థలను అభివృద్ధి చేసే సమర్థుల అవసరం నేడు దేశానికి ఎంతగానో ఉందని అభిప్రాయపడ్డారు. మన దేశంలో పురుడు పోసుకున్న ఎన్నో సంస్థలు ప్రపంచ స్థాయిలో విజయాలు సాధించాయని గుర్తించారు. ఆ స్ఫూర్తిని మరోసారి మననం చేసుకోవాలన్నారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా మనమంతా ముందుకు సాగుతున్నామని, ఈ తరుణంలో జాతి నిర్మాణం కోసం మానవ వనరుల నిర్మాణం అత్యంత కీలకమని వివరించారు.

# 12 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చిద్దాం..

(మొదటి పేజీ తరువాయి)

సీఎం ప్రసంగం ఆయన మాటల్లోనే... రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనలో ఎన్నో పనులు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఎప్పుడో బ్రిటిష్ కాలమైన 1931లో చేసిన కులగణన తప్ప ఈనాటికీ ఎవరూ లెక్క చెప్పలేదు. బీసీలు చైతన్యం అవుతున్నారు. తమ లెక్క చెప్పాలని అంటున్నారు. దేశంలో మొదటిసారి ప్రతి కులం లెక్క తీసేందుకు కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచాం. 30ఏళ్లుగా పీటముడి పడిన ఎస్సీ వర్గీకరణకు పరిష్కారం చూపాం.దఏడాదిలోనే సాధించిన ఈ విజయాలు కేసీఆర్ కళ్లకు కనబడటం లేదా? ప్రభుత్వం ఏర్పడి 12 నెలలు కాకముందే దిగిపోవాలని చూస్తున్నారు. కళ్లలో నిప్పులు, కడుపులో కత్తులు పెట్టుకొని మన మధ్యనే పంచాయతీ పెట్టాలని చూస్తున్నారు. తాను కొడితే గట్టిగా వేరేలా ఉంటుందని కేసీఆర్ అంటున్నారు. ఆయన కొట్టాల్సి వస్తే ఫాంహౌస్‌లో డ్రగ్స్ పార్టీలు చేసిన కొడుకును, ఢిల్లీలో లిక్కర్ దందా చేసిన బిడ్డను, కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు మింగిన అల్లుడిని కొడితే వాళ్లకు బుద్ధి వస్తుంది.

**కేసీఆర్ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు..**

పాలమూరు నుంచి కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించినా ఈ ప్రాంతంలో ఏ ఒక్క ప్రాజెక్టునూ పూర్తిచేయలేదు. పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తిచేసే అవకాశం ఉన్నా ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చిన పాపం బీఆర్ఎస్‌దే. అప్పుడే పూర్తిచేసి ఉంటే ఇప్పుడు చంద్రబాబుతో పంచాయతీ ఎందుకు వచ్చేది? పోతిరెడ్డిపాడు ద్వారా జగన్ ఏపీకి 40వేల క్యూసెక్కులు తరలించుకుపోతుంటే కేసీఆర్ ఊడిగం చేశారు. ఆనాడు మంత్రిగా ఉన్నది హరీశ్‌రావు కాదా? జగన్‌తో కలసి ప్రగతిభవన్‌లో రాయలసీమ ప్రాజెక్టుకు పథకం పన్నింది ద్రోహం కాదా? రాయలసీమ ప్రాజెక్టు పూర్తయితే రోజుకు 10 టీఎంసీల చొప్పున నెల రోజుల్లోనే శ్రీశైలం ఖాళీ అవుతుంది.

**మహిళలకు ఏడాదికి రెండు చీరలు..**

దేశంలోనే మొట్టమొదటిసారిగా నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ప్రారంభించాం. ఇందిరా మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మహిళల చేతికి పర్యవేక్షణ, మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో 600 బస్సుల కొనుగోలు, పావలా%-% జీరో వడ్డీ రుణాలతో మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని మహిళా సంఘాల మహిళలకు ఏడాదికి 2 నాణ్యమైన చీరలు అందిస్తాం. పరిశ్రమల ఏర్పాటుతో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇచ్చే బాధ్యత నాది.

ఉద్దండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యకు పరిష్కారం చూపుతాం" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి, జి.మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌కు మళ్లీ అధికారం కల: మంత్రులు**

రాష్ట్రంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందన్నది కలగానే మిగులుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని అలాంటిది ఏడాది పాలనలో కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని చెప్పారు. రాష్ట్రంలో కులగణనతోపాటు ఎస్సీ వర్గీకరణకు పరిష్కారం చూపి చరిత్రలో నిలిచామని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.



సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సామాజిక న్యాయం అందిస్తూ అసమానతలను తొలగిస్తామన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని సింగారం గేటు వద్ద మహిళా సమాఖ్య ఆధ్యర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, బీజేపీ నాయకురాలు, ఎంపీ డీకే అరుణ మధ్య సరదా సంభాషణ చోటుచేసుకుంది. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను ఒకచోటుకు చేర్చి, మహిళా శక్తిని చాటుతూ నిధులు ఇవ్వాలని ప్రధాని మోదీని కోరతామని సీఎం రేవంత్ పేర్కొనగా.. ఎంపీ డీకే అరుణ కలుగజేసుకుని కేంద్రం ఇప్పటికే నిధులను ఇస్తోందని చెప్పారు.

# జర్నలిస్టులకు ఆరోగ్య, జీవిత బీమా: భట్టి

**రూ.3 వేల కోట్లతో.. ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి పథకాలు**

**సంక్షేమం కోసం ఎన్ని నిధులైనా వెచ్చిస్తాం**

**వివిధ సంక్షేమ శాఖల బడ్జెట్ ప్రతిపాదనల భేటీలో డిప్యూటీ సీఎం భట్టి**

హైదరాబాద్, :రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ యువతకు ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రూ.3 వేల కోట్లతో స్వయం ఉపాధి పథకాలను అందించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల బడ్జెట్ ముందస్తు సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను భట్టి సమీక్షించారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలకు ఎన్ని నిధులైనా వెచ్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. గత పదేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేయలేదన్నారు. ఈ దృష్ట్యా కాంగ్రెస్ సర్కారు హయాంలో ఈ పథకాలను తేవాల్సి ఉందని.. వాటికి సంబంధించిన ప్రణాళికలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అద్దెలు, డైట్ చార్జీలను ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను అధికారులు ఆర్థికశాఖ నుంచి ఎప్పటికప్పుడు క్లియర్ చేయించుకోవాలన్నారు. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలను మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ అధికారులు నిరంతరం తనిఖీ చేసేలా సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

# అబద్ధాలతో ఐదేళ్లు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు

(మొదటి పేజీ తరువాయి)

ఇంకొకరు అయితే నమస్కారం పెట్టి వెళ్లిపోయేవారని అన్నారు. ప్రభుత్వం మీద పట్టు కోసం మూడు మాసాలు పట్టిందని.. అన్ని శాఖల్లో అప్పులు తప్ప ఏమి కనబడలేదని తెలిపారు. 22 మంది ఎంపీలు గెలిచారు కాబట్టే కేంద్రంలో మన పలుకుబడి పెరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే నిలదొక్కుకోగలిగామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు బకాయిలు అన్ని తీరుస్తున్నామని, అభివృద్ధిని గాడీలో పెడుతున్నామని తెలిపారు. పల్లె పండుగ, రోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లు రూ.1300 కోట్లతో గోతులు పూడుస్తున్నామని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని, పోలవరం త్వరలోనే పూర్తి చేస్తామని ఉద్ఘాటించారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చుకుంటూ వెళు_న్నామన్నారు. తల్లికి వందనం, మిగిలినవి త్వరలోనే అమలు చేస్తామని స్పష్టం చేశారు. వేసవి సెలవుల తర్వాత అన్ని సదుపాయాలతో పాటు తల్లికి వందనం అమలు చేస్తామన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఏప్రిల్ నెలలో మత్స్యకార భరోసా రూ. 20 వేలు ఇస్తామని ప్రకటించారు . పీఎం కిసాన్‌కి తోడు అన్నదాత సుఖీభవ కింద ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తోడ్పాటు అందిస్తామని ప్రకటించారు. 24 శాతం వ్యవసాయం నుంచే రాష్ట్రానికి ఆదాయం వస్తుందని తెలిపారు. జగన్ వ్యవసాయ రంగానికి నష్టం చేకూర్చారని ధ్వజమెత్తారు. ఇన్స్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ, యాంత్రీకరణ కూడా గడచిన ఐదేళ్లుగా ఏం లేదని చెప్పారు. కరువు, వరదల్లో పైసా సహాయం లేదన్నారు. రైతు పంటకు ధర కూడా లేదని అన్నారు. అష్ట కష్టాలతో రైతు అమ్మిన ధాన్యానికి ఆరేడు మాసాల తర్వాత డబ్బులు ఇచ్చేవారని తెలిపారు. రూ.1600 కోట్లను రైతులకు వైసీపీ ప్రభుత్వం బకాయి పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది మాసాల్లో 5 తుఫానులు వస్తే త్వరితగతిన రూ. 270 కోట్లు సాయం చేశామని గుర్తుచేశారు. ప్రభుత్వం చేసిన సాయం చెప్పడానికి ఇష్టం లేకపోతే సైలెంట్‌గా ఉండాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

ప్యాలస్‌లో ఉండే జగన్ బయటకు వచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. కరోనాలో మినహా మిర్చికి మంచి ధర లేదు. మిర్చి విషయంలో జగన్ పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. 2020లో జగన్ జీవో ఇచ్చాడు.. గుంటూరు మిర్చి యార్డులో రూ.13500 ధర ఉంది. మిర్చికి మద్దతు ధర పేరుతో జగన్ ఆనాడు రూ.7500 ధర ఇచ్చాడు.. దీనిపై ఇప్పటికే జగన్‌ను ప్రశ్నించా. జగన్ గగ్గోలు పెడుతుంటే నవ్వాలో ఏమి చేయాలో అర్థం కావడం లేదు. సీజన్ రాక మునుపే మిర్చి విషయంలో తాము పర్యవేక్షణ చేస్తున్నాం. ఇప్పటికే ఐదుసార్లు

చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. ఒకప్పుడు చైనా, వియత్నాం దేశాలకు భారీగా మిర్చి ఎగుమతి అయ్యేది. మన రకాలే ఇప్పుడు అక్కడ సాగవుతుండటంతో డిమాండ్ తగ్గింది. మిర్చి రైతుల విషయంలో సీఎం చంద్రబాబు కేంద్రంతో చర్చించారు. రూ.11400 అనుకుంటున్నారు.. కానీ చాలా తక్కువ.. మద్దతు ధర ఎంత అయితే బాగుంటుందో రాష్ట్రాన్ని అడిగారు.. అది నేటి సాయంత్రం÷నైల్ చేస్తున్నాం. పంటలకు కేంద్ర ప్రభుత్వ సాయం 25 శాతం నుంచి 75 శాతం వరకూ తోడ్పాటు పెంచింది. టమాటా ధరలు రాష్ట్రంలో బాగా తగ్గాయి.. గతంలో తగ్గితే రోడ్ల మీదనే పారబోసేవారు. ఇప్పుడు అందుకు భిన్నంగా వెళ్తున్నాం.. ఇప్పటికే సమీక్ష నిర్వహించాం.. ఉన్నది ఉన్నట్లుగా కొనుగోలు చేయాలని కొన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించా. రూ. 8, 9లకు కొనుగోలు చేసి.. రాష్ట్రంలో అన్ని రైతు బజారులకు సరఫరా చేసి.. ప్రాఫిట్ లేకుండా అమ్మకాలు చేస్తున్నాం. జగన్ రాష్ట్రాన్ని 50 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లాడు. తాము అభివృద్ధిపైనే దృష్టి పెట్టాం.

## ఆ దేవుడే దిగి వచ్చినా బెంగళూరు బాగు పడదు: డీకేఎస్

బెంగళూరు: కాంగ్రెస్ సీనియర్ నేత, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారి తీశాయి. భగవంతుడే స్వయంగా వచ్చినా బెంగళూరు నగరం బాగుచేయలేడంటూ వ్యాఖ్యానించారాయన. దీంతో ఇటు నగరవాసులు.. అటు రాజకీయ వర్గాలు ఆయనపై మండిపడుతున్నాయి. 'బెంగళూరు నగరాన్ని రాత్రికి రాత్రే మార్చేయలేం. ఈ మహా నగరం ఏ రెండేళ్లకో, మూడేళ్లకో మారదు. ఒకవేళ దేవుడే తల్చుకున్నా అది సాధ్యపడదు. నగరాన్ని బాగు చేయాలంటే.. ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో అది జరగాల్సిందే తప్ప మరో మార్గం లేదు" అని శివకుమార్ ఓ వర్క్‌షాప్‌లో వ్యాఖ్యానించారు. సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా బెంగళూరులో ట్రాఫిక్‌జామ్ వాహనదారులకు నిత్యం నరకం చూపిస్తుంటుంది.

# మణిపూర్‌లో ఏం జరిగిందో మీకు తెలుసు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తావించింది. కులాల జాబితాలో సవరణలు చేసే అధికారం కేవలం పార్లమెంట్‌కు మాత్రమే ఉంటుంది కాబట్టి.. పార్లమెంట్‌నే ఆశ్రయించాలని సూచించింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆరె కటిక కులస్తులను ఎస్సీల జాబితాలో చేర్చాలని కోరుతూ తెలంగాణ ఆరె కటిక (ఖటిక్) అసోసియేషన్ జనవరి 8న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చింది. కొన్ని రాష్ట్రాల్లో ఆరె కటిక కులస్తులు ఎస్సీ సామాజిక వర్గంలో ఉండగా, మరికొన్ని రాష్ట్రాల్లో వెనుకబడిన తరగతుల (ఓబీసీ) వర్గంలో ఉన్నారని ఆరె కటిక అసోసియేషన్ కోర్టుకు తెలిపింది. దీంతో వేరే రాష్ట్రానికి చెందిన అమ్మాయి లేదా అబ్బాయితో పెళ్లి జరిగినప్పుడు రిజర్వేషన్ల విషయంలో సమస్యలు ఎదురవుతున్నాయని పిటిషన్‌లో పేర్కొంది.శుక్రవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. సీనియర్ న్యాయవాది రహీమ్, రాజు సోంకర్‌లు పిటిషనర్ తరఫున వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతుండగా.. 'అసలు మీ పిటిషన్ విచారణకు ఎలా సమర్థనీయం?'అని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. 'మణిపూర్‌లో ఏం జరిగిందో మీకు తెలుసు కదా? అక్కడ మైతేయి కులస్తులకు సంబంధించిన కేసులో హైకోర్టు నిర్ణయం తర్వాత ఏం జరిగింది? మణిపూర్‌లో ఎలా అల్లర్లు జరిగాయో చూశారు కదా?'అంటూ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అయితే రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని, హైకోర్టుకు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు. అందుకు సైతం ధర్మాసనం అభ్యంతరం తెలుపుతూ..'కులాల జాబితాను సవరించడం, కొత్త చట్టాలను రూపొందించడం పార్లమెంట్ చేస్తుంది.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ప్రజల
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
శనివారం 22 -2-2025



# ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు

**సమయానికి పరీక్ష కేంద్రానికి చేరాలి**

**హాల్ టికెట్ల జారీలో యాజమాన్యం ఇబ్బంది పెడితే చర్యలు**

**జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సరియా**



**ఒంగోలు అస్త్రం ప్రతినిధి:** గ్రూప్ - 2, ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఫీజులు, హాల్ టికెట్ల పరంగా యాజమాన్యాలు ఎక్కడైనా ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం ప్రకాశం భవనంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఆమె వెల్లడించారు.

**సకాలంలో చేరుకోవాలి...**

ఏపీపీఎస్సీనిర్వహించే గ్రూప్ %-% 2 మెయిన్సు పరీక్షలు జిల్లాలోని 7 సెంటర్లలో ఈ నెల 23 న జరుగనున్నాయన్నారు. ఉదయం,మధ్యాహ్నం సమయాలలో జరిగే ఈ పరీక్షలలో 4,544 మంది అభ్యర్థులు హాజరు కాబోతున్నారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేసారన్నారు. ఒంగోలు, నగర శివారులోని క్విస్ కాలేజీ, నాగార్జున డిగ్రీ కాలేజీ, శ్రీహర్షిని డిగ్రీ, పీజీ కాలేజీ, రైస్ కాలేజీ, పేస్ కాలేజీలలో ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 10 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, ఇందుకోసం 8:30 నుంచి 9:30 వరకు అభ్యర్థులను అనుమతిస్తామన్నారు. మధ్యాహ్నం పరీక్ష మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని, ఇందుకోసం మధ్యాహ్నం 1:30 నుంచి 2:30 గంటల వరకు అభ్యర్థులు అనుమతిస్తామని కలెక్టర్ చెప్పారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ పరీక్షలకు 15 నిమిషాలు గ్రేస్ పీరియడ్ ఉంటుందన్నారు. పరీక్ష నిడివి రెండున్నర గంటలు అని చెప్పారు. జిల్లాలో ఈ పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షించేందుకు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ కోఆర్డినేటింగ్ ఆఫీసరుగా ఉంటారని, మరో ఏడుగురు జిల్లాస్థాయి అధికారులను లైజనింగ్ ఆఫీసర్లుగా నియమించామని కలెక్టర్ తెలిపారు. మొబైల్ ఫోన్లు , స్మార్ట్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు వేటినీ పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. అభ్యర్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఆయా పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసినట్లు వివరించారు. దివ్యాంగులు, గర్భిణులు గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అభ్యర్థులందరూ హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక ఫోటో గుర్తింపు కార్డును తీసుకురావాల్సి ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలో, పరీక్ష రాసే సమయంలో అనుచితంగా ప్రవర్తిస్తే సదరు అభ్యర్థులను డీబార్ చేస్తామని, క్రిమినల్ కేసులు నమోదు చేసి న్యాయపరమైన చర్యలు కూడా తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు వుంటే నివృత్తి చేయడం కోసం కలెక్టరేట్ లో 8801188046 నెంబరుతో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామన్నారు.

**ఇంటర్ పరీక్షలకు 42,439 మంది**

మార్చి ఒకటీనుంచి 20 వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో 67 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు 21624 మంది ప్రధమ, 20815 మంది ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. హాల్ టికెట్లతో ఉదయం 8:30 గంటలలోపే పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత వచ్చే విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షి%శీ%చేందుకు 3 సిట్టింగ్ స్క్వాడ్స్, మరో 3 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షలు సీసీటీవీల నిఘాలో జరుగుతాయన్నారు. రాష్ట్ర కార్యాలయం నుంచి ఇద్దరు పరిశీలకులను కూడా నిర్మించినట్లు కలెక్టర్ చెప్పారు. పరీక్షల నిర్వహణ కోసం 24 గంటలూ పనిచేసేలా జిల్లా స్థాయిలో 08592-281275 నెంబరుతో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు హాల్ టికెట్లను ముందుగానే జారీ చేయాలని కళాశాలల యాజమాన్యాలకు కలెక్టర్ స్పష్టం చేశారు. హాల్ టికెట్లు జారీ చేసేటప్పుడు కాలేజీ / హాస్టల్ బకాయిలు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తే సహించబోమని ఆమె హెచ్చరించారు. హాల్ టికెట్లను 9552300009 నంబరుకు వాట్సాప్ లో హాయ్ అని మెసేజ్ చేయటం ద్వారానూ ఉచితముగా డౌన్లోడ్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

**183 కేంద్రాలలో టెన్త్ పరీక్షలు**

మార్చి 17 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో 183 సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 29,602 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయబోతున్నట్లు చెప్పారు. వీరిలో బాలురు 14,994 మంది, బాలికలు 14,608 మంది ఉన్నట్లు వివరించారు. విద్యార్థులలో 28176 మంది ఇంగ్లీష్ మీడియం, 1423 మంది తెలుగు మీడియం, మరో ముగ్గురు ఉర్దూ మీడియం వారు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గం. నుంచి మధ్యాహ్నం 12.45గం. వరకు జరుగుతాయని అన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షి%శీ%చే%శీ%దుకు 9 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అదేవిధం గా ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో మార్చి 17 నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు 1,564 మంది, మార్చి 3 నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షలకు 4,175 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. పరీక్షలకు వెళ్లే విద్యార్థుల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎలాంటి పుకార్లను వ్యాప్తి చేసినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

**పటిష్ట భద్రత : ఎస్పీ**

ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని గ్రూప్-2 మెయిన్స్ వ్రాత పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రమునకు 200 మీటర్ల దూరం వరకు నిషిద్ధ ప్రదేశంగా భావించి 144 సెక్షన్ అమలులో ఉందని, ఈ పరీక్ష ముగిశాక ఆ పత్రాలు స్ట్రాంగు రూంలకు వెళ్లేంత వరకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవటం జరిగిందని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లో పోలీస్ హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేయటం జరుగుతుందని, అభ్యర్థుల కొరకు అత్యవసర సమయంలో ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. అభ్యర్థులకు పరీక్షల సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని, ప్రశాంతంగా మరియు సజావుగా పరీక్షలు నిర్వహించేలా పోలీస్ శాఖ తరఫునుండి అన్ని చర్యలు తీసుకున్నామని తెలియచేసినారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకొని విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటంజరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద డ్రోన్ ద్వారా కూడా భద్రతను పర్యవేక్షిస్తామని ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు హాల్ టిక్కెట్స్ లో సూచించిన నియమ, నిబంధనలు కుణ్ణంగా చదువుకొని, వాటిని పాటించాలన్నారు. సోషల్ మీడియాలో మెయిన్స్ పరీక్ష గురించి నిజానిజాలు తెలుసుకోకుండా తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా, షేర్ చేసే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగినా వెంటనే %ణ×గూా% 100/112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలని ఎస్పీ తెలియచేసారు. ఈ సమావేశంలో డి.ఆర్.వో. శ్రీ. బి. చిన ఓబులేసు, ఆర్.ఐ.ఓ. సైమన్ విక్టర్, డి.ఈ.ఓ. కిరణ్ కుమార్, పాల్గొన్నారు.



## జననం మరణ నమోదుపై దృష్టి సారించండి

**మాతా శిశు సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.**

**జిల్లా వైద్య ఉపసంచాలకులు శ్రీనివాసరెడ్డి**

**ఒంగోలు అస్త్రం ప్రతినిధి :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లుని గొల్లపూడి విజయవాడ ఉపసంచాలకులు శ్రీనివాసుల రెడ్డి మర్యాదపూర్వహకముగా కలిసినారు. ఈసందర్భముగా ఒంగోలులో మునిసిపల్ కార్పోరేషన్ సర్వజన ఆసుపత్రి ప్రవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న జనన మరణముల నమోదు వివరములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప సంచలకులు మాట్లాడుతూ జననములు సంభవించిన వెంటనే ప్రవేట్ ఆసుపత్రిలలో వారు డిశ్చార్ చేయు సమయములో వారికీ జనన ధ్రువీకరణ పత్రములు విధిగా అందజేయాలని ఆదేశించారు.ఆసుపత్రిలలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి సిజేరియన్ ప్రసవాలను అత్యవసరమైనచో చేయవలెనని ఆదేశించారు. ప్రసవాలకు సంబంధించిన అన్ని రికార్డ్స్ రిజిస్టర్స్ ను ఎప్పటికి అప్పుడు తగు సమాచారంతో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రసవ వివరాలను జనన మరణ పోర్టల్ లోఆన్లైన్ లో అప్పలోడ్ చేయవలసినదిగా ఆదేశించారు ఈ సందర్భముగా జిల్లా వైద్య ఆరోజిశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రములలోని నెలకు కనీసం 10 ప్రసవాలు చేయాలని అందుకు అవసరమైన మందులు పరికరములు సిద్ధంగా ఉంచుకొనవలసినదిలగా వైద్యాధికారులను ఆదేశించినట్లుగా తెలిపారు ప్రవేట్ ఆసుపత్రులలో ఎక్కవ సిజేరియన్ ప్రసవాలు జరుగుచున్న ప్రవేట్ ఆసుపత్రులను గుర్తించి సిజేరియన్ ప్రసవాలను అత్యవసరమైనచో చేయవలెనని ఆదేశించినట్లుగా తెలిపారు ప్రాథమిక ఆరోగ్యకేంద్రములలో జరిగిన ప్రసవాలను వెంటనే యాన్.టి.ఆర్ వైద్య సేవ పోర్టల్ నందు నమోదు చేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రములో ప్రసాద్ గణాంకాల అధికారి. డి. శ్రీనివాసులు మాసు మీడియా అధికారి . ప్రభాకర్ రెడ్డి డేటా మేనేజర్ పాల్గొన్నారు .

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన శాసనసభ్యులు ఉగ్ర

**ఆలయం కు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి : డాక్టర్ ఉగ్ర**

**భక్తులకు తాగునీటి సౌకర్యం ఎండకు ఇబ్బంది కలగకుండా టెన్టను ఏర్పాటు చేయాలి**





**చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానమును శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి సందర్శించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు 67వ సప్తహిక మహా బ్రహ్మోత్సవములు ఘనంగా నిర్వహించాలన్నారు. శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భంగా దేవస్థానం కు వచ్చు ప్రతి భక్తుడికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ కార్యనిర్వాహక అధికారి శ్రీ గిరి రాజు నరసింహ బాబు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్ని ఆదినారాయణ వారికి ఆదేశించడం జరిగింది. అంతేకాకుండా భక్తులకు తాగునీటి సౌకర్యం ఎండకు ఇబ్బంది పడకుండా ఎక్కడికక్కడ టెంట్లు మరియు టాయిలెట్లను ఏర్పాటు చేయాలని వారికి ఆదేశించడం జరిగింది. అనంతరం బ్రహ్మోత్సవాలు తదుపరి అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా దేవస్థానం యొక్క మాస్టర్ ప్లాన్ ను తయారు చేయించవలెనని వారికి ఆదేశించడం జరిగింది అంతేకాకుండా ఆలయం ఆవరణలో చెట్లు ఎక్కువగా పెంచాలని అన్నారు. స్వామివారి దర్వాజా ముఖద్వారంనకు 30 కేజీల వెండి తొడుగు చేయించిన దాతలను ఆయన అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు టిడిపి నాయకులు ఆలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## యక్కంటి ని సన్మానించిన వైసీపీ నేతలు

**దద్దాల ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా**

**స్థానిక ఎన్నికల విజయమే ధ్యేయంగా పార్టీకి పనిచేస్తా**

**మండలపార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి**



**హనుమంతునిపాడు అస్త్రం ప్రతినిధి :** హనుమంతునిపాడు వైసీపీ మండల పార్టీ అధ్యక్షులుగా ముప్పాళ్లపాడు మాజీ సింగల్ విండో అధ్యక్షులు,మాజీ వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు యక్కంటీ శ్రీనివాసరెడ్డిని మరో మారు జిల్లా అధిష్టానం మండల పార్టీ అధ్యక్షులుగా నియమించింది. ఈయనకు మండలంలోని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. తన మీద నమ్మకంతో రెండవసారి మండలపార్టీ అధ్యక్షులుగా నియమించిన వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యదవ్ కు యక్కంటీ శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి తోడ్పనన్నారు. దద్దాల నారాయణ యాదవ్ నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలతో మమేకమై పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఉపవిద్యాశాఖాధికారి



**సింగరాయకొండ: అస్త్రం న్యూస్ :** శుక్రవారం ఒంగోలు ఉప విద్యాధికారి ఏ.చంద్రమౌళీశ్వర్ సింగరాయకొండ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతుల నిర్వహణను పరిశీలించారు. తరగతులలో విద్యార్థినులచే చదివించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆ తర్వాత పదవ తరగతి విద్యార్థినులతో సంభాషిస్తూ పలు సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు రాసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల సిబ్బంది సమావేశాన్ని నిర్వహించి పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. పాఠశాల ఉపాధ్యాయునులు పదవ తరగతి విద్యార్థినుల కై ఉన్నతాధికారుల సూచనల ప్రకారం తీసుకున్న చర్యలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. మొత్తం మీద పాఠశాల నిర్వహణ గురించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయిని జె .మాధవి మరియు ఇతర బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.







## రెవెన్యూ సదస్సుల నిర్వహణపై ప్రత్యేక కార్యదర్శి సమావేశం

**ఒంగోలు అస్త్రం ప్రతినిధి:** రెవెన్యూ సదస్సులపై రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ.సిసోడియా ప్రత్యేక సమావేశం నిర్వహించేందుకు శుక్రవారం ఒంగోలు వచ్చారు.ఆయన నగరంలోని కె.బి.హెూటల్ లో విశ్రాంతి తీసుకోగా జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ .ఆర్.గోపాలకృష్ణ, డిఆర్ఓ బి. చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ కె.లక్ష్మీప్రసన్న ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీల పరిష్కారము, రీసర్వే జరుగుతున్న తీరుపై శనివారం సబ్ కలెక్టర్, ఆర్డిఓలు, తహసిల్దార్లతో సిసోడియా ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు.

## బాలల హక్కులు కాపాడడం అందరి బాధ్యత

### ఆర్ డి ఓ కేశవ వర్ధన్ రెడ్డి




**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** బాలల హక్కులు కాపాడడం అందరి బాధ్యత అని ఆర్ డి ఓ కేశవ వర్ధన్ రెడ్డి అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమం పై శుక్రవారం కనిగిరి డివిజన్ రెవిన్యూ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముందుగా బంగారు బాల్యం కార్యక్రమం పై వివిధ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు పిల్లలందరికీ విద్య వైద్యంతో పాటు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంగా బంగారు బాల్యం కమిటీలు పనిచేస్తున్నాయని అన్నారు.బాల్య వివాహాలు జరగకుండా చూడాలని అప్పుడే డ్రాపౌట్ ను తగ్గించవచ్చని అన్నారు.వెట్టి చాకిరి నిర్మూలనలో భాగంగా బాల కార్మిక వ్యవస్థను రూపుమాపే ప్రయత్నం చేయాలని అన్నారు.ఈ మధ్యకాలంలో ముందస్తుగా బాల్య వివాహాలు నిలిపివేసినందుకు బంగారు బాల్యం కమిటీ సభ్యులను అభినందించారు. ప్రతి గ్రామంలో జరుగుతున్న వివాహాలను నమోదు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో కిశోర బాలికల క్లబ్ లు ఏర్పాటు చేసి పౌష్టికాహారం,సామాజిక రుగ్మతల, ఆరోగ్యం మీద అవగాహన కల్పించాలన్నారు. బంగారు బాల్యం ప్రోగ్రాం లో 0-18 లోపు పిల్లల సర్వే కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాలల హక్కులకు భంగం కలిగిస్తే ఎవరిని వదిలిపెట్టేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు,స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి బంగారు బాల్యం మరియు మిషన్ శక్తి టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమ్మ భాషను కాపాడుకుందాం

### ఆకర్షణగా నిలిచిన తెలుగు కవుల చిత్ర ప్రదర్శన

**పొదిలి అస్త్రం ప్రతినిధి :** మన మాతృభాష తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వాలు, భాషాభిమానులు కృషి చేయాల్సిన అవసరం ఉందని పార్వతీపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెన్నెల మల్లికార్జున రావు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మన మాతృభాష తెలుగును కాపాడుకుంటూనే ఆంగ్ల భాషను గౌరవిద్దామని చెప్పారు వందమంది తెలుగు కవుల చిత్రాలు ,వారి రచనలు ప్రదర్శించారు. తెలుగు కవుల చిత్ర ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులకు తెలుగు పద్యాల కంఠస్థ పోటీలు, తెలుగు భాష ప్రాధాన్యత అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాషిని, సునీత, ఆదిలక్ష్మి ,వరలక్ష్మమ్మ , సుజాత రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.















## ఘనంగా గరుడసేవ మహోత్సవం

**చంద్రశేఖరపురం : అస్త్రం ప్రతినిధి :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారయణ స్వామి వారి దేవస్థానములో మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు సందర్భగా రెండవ రోజు గరుడవాహనసేవ, గ్రామోత్సవము కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఊరేగింపు తిలకించడం జరిగింది. స్వామివారి పూజలో పాల్గొన్న ఉభయదాతలు తుమ్మలపెంట వెంకట రమణయ్య, శివకుమారి కుటుంబ సభ్యులు కొమరోలు , ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని ఆదినారాయణ, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకటరావు గ్రామస్తులు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టంతో కాకుండా ఇష్టంతో చదవండి

### ఉత్తమ ఫలితాలు సాధించండి

### జిల్లా సాంఘిక సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మణ్ నాయక్

**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పరీక్ష ఫలితాలలో విజయం సాధించాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సమీకృత బాలికల హాస్టల్ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి మంచి విద్యఅందించడంతోపాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తుంది అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థిని విద్యార్థులు అందిపుచ్చుకొని పరీక్షా ఫలితాలలో మంచి ప్రావీణ్యత సంపాదించాలన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ప్రావీణ్యత సాధించి మీ జీవితాలను, జన్మనిచ్చిన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. స్థానిక స్థానిక సమీకృత బాలికల వసతి గృహం లో సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ తరగతులను ఆయన సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సౌజన్యంతో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో విద్య ను అభ్యసిస్తున్న విద్యార్థులకు రాబోవు పరీక్షలలో ఒత్తిడి తగ్గించుటకు, సబ్జెక్టులపై ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సబ్జెక్టులపై ప్రావీణ్యత కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రతి సబ్జెక్టుపై గంటపాటు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణకు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి పరిధిలోని ఎనిమిది వసతి గృహాలలో 180 మంది




విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలో 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి విద్యార్థికి ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్, స్టేషనరీ మెటీరియల్ ను ముందుగానే పంపిణీ చేయటం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కనిగిరి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి పి శివ నాయక్, వసతి గృహ సంక్షేమ అధికారులు బి కిరణ్ రాజు, ఎస్ వి కే శాస్త్రి, కే చంద్ర కుమారి, ఎస్ జయంతి, జి మురళీకృష్ణ, సుమన్ శాస్త్రి, తో పాటు సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సీ సీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి అస్త్రం న్యూస్:** కనిగిరి పట్టణంలోని బొడ్డు చావడి సెంటర్ నుండి సిసి రోడ్డు ను నాజ్ సెంటర్ వరకు 15 వ ఆర్థిక సంవత్సరం నిధులతో నిర్మించనున్నారు. 25 లక్షల .వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డుకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సిసి రోడ్డు డ్రైనేజ్ కాలువలు లేని చోట్ల వాటిని నిర్మిస్తామన్నారు. పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ దేవకి సత్యవతి, మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్ ఏ ఈ కోటేశ్వరరావు, మున్సిపల్ అధికారులు స్థానిక టిడిపి నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తొందరగా కోలుకోవాలని ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 21):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి జాగిరి వెంకటేష్, కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఉదర సంబందించిన సమస్యలతో హాస్పిటల్ చేరారని సోనియా గాంధీ తొందరగా కోలుకోవాలని ఈరోజు గోదావరిఖనిలోని ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# కృష్ణ నీళ్లు ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న కళ్ళున్న కబోధిలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### కె ఆర్ ఎం బి కి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చెప్పడం లేదు

### తెలంగాణను ఎడారిగా చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సారధ్యంలో సూర్యాపేట జిల్లా నుంచి జల పోరాటం మొదలవుతుంది

### మాజీ రాజ్యసభ సభ్యులు బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్

**సూర్యాపేటజిల్లాప్రతినిధి, ఫిబ్రవరి 21,అస్త్రం న్యూస్ :** కృష్ణానది నీటిని అక్రమంగా ఆంధ్రకు తరలిస్తున్నా అసమర్ధ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కండ్లున్న కబోదిలా ఉందని రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ కు వెయ్యి టీఎంసీల నీరు వస్తే అందులో 60% ఆంధ్ర, 40% తెలంగాణ వాడుకోవాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు పదివేల క్యూసెక్కుల నీటిని ఆంధ్రకు దొంగతనంగా తరలించారని అన్నారు. వాళ్లకు రావాల్సిన నీటినే కాకుండా ఇంకా అక్రమంగా నీటిని తరలిస్తున్న ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి లు నోరు మెదపకపోవడం మన దౌర్భాగ్యమన్నారు. మా నాయకులు హరీష్ రావు కృష్ణా జలాలను అక్రమంగా వాడుకుంటున్నారని కేఆర్ఎంబి వద్ద ధర్నా చేస్తామని, ఢిల్లీకి వెళ్తామని హెచ్చరించిన తర్వాత కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కృష్ణ నదిపై తుంగభద్ర, నావలి రెండు చెక్ డ్యాములు తయారు చేసేందుకు ఆంధ్ర తిరుగుతున్నా ఆ ప్రాజెక్టులు కట్టవద్దని కె ఆర్ ఎం బి కి పోయి చెప్పిన దాఖలాలు లేవన్నారు. బిజెపికి ఎనిమిది మంది ఎంపీలు ఉన్న, కేంద్ర మంత్రులుగా బండి సంజయ్ కిషన్ రెడ్డిలు ఉన్న ఈ విషయమై స్పందించలేదని తెలంగాణ వాటా ప్రకారం కృష్ణా జలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏడాదికి రెండుసార్లు నీళ్లు ఇచ్చామని, లిఫ్టుల ద్వారా లక్ష ఎకరాలకు, నాగార్జునసాగర్ ద్వారా 4:30 లక్షల ఎకరాలకు ఎస్ఎల్బీసీ ద్వారా రెండున్నర లక్షల ఎకరాలకు నీరు ఇచ్చామన్నారు. తెలంగాణను ఎడారిగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని భవిష్యత్తులో సూర్యాపేట నల్లగొండ హైదరాబాద్ మహబూబ్నగర్ జిల్లాల ప్రజలు తాగునీటికీ కూడా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నాగార్జునసాగర్ వద్ద కేంద్ర బలగాలను తొలగించాలని శ్రీశైలం వద్ద ఆంధ్ర బలగాలు ఉంటే నాగార్జునసాగర్ వద్ద కేంద్ర



బలగాలను ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు సన్నాయి నొక్కులకు మాయమాటలకు రేవంత్ రెడ్డి లొంగిపోయి తెలంగాణను ఎడారిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీమంత్రి జగదీష్ రెడ్డి సారధ్యంలో సూర్యాపేట జిల్లా నుంచి జల పోరాటం మొదలవుతుందన్నారుకృష్ణాజిల్లాల అక్రమ తరలింపు పై ఢిల్లీకి వెళ్లి కేఆర్ఎంబిని ప్రశ్నించేందుకు మేము వస్తామని మీరు వస్తె కలసి పోరాడుదామన్నారు. జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిని ఒప్పించి ఆంధ్రకు పోయే నీటిని ఆపాలన్నారు. ఎస్సారెస్పీ రెండవ దశ ద్వారా ఆరేండ్లు నీళ్లు ఇచ్చామని ప్రస్తుతం నీళ్లు ఇవ్వకపోవడంతో తుంగతుర్తి సూర్యాపేట మునగాల లో పంటలు ఎండిపోతున్నాయన్నారు. కృష్ణ జలాలు ఆంధ్రకు అక్రమ తరలింపును అడ్డుకోవడం తో పాటు రైతుల పంటలకు సకాలంలో నీళ్లు ఇచ్చి పంటలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు తూడి నరసింహారావు తదితరులు ఉన్నారు.

# దురాజుపల్లి పెద్దగట్టు లో విధులు నిర్వర్తించిన సిబ్బంది అందరికీ అభినందనలు

### తెలిపిన ఎస్పి సన్ ప్రీత్ సింగ్

**సూర్యాపేటజిల్లాప్రతినిధి, ఫిబ్రవరి 21,అస్త్రం న్యూస్ :** దురాజుపల్లి పెద్దగట్టు శ్రీ.లింగమంతుల స్వామివారి జాతర ప్రశాంతంగా ముగిసింది అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపినారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగలేదని, ఎలాంటి అవాంచనీయ సంఘటలు, నేరాలు, ప్రమాదాలు జరగకుండా కృషి చేశాం అన్నారు. జాతరలో జిల్లా పోలీసు సిబ్బంది ముందస్తు ప్రణాలికతో పని చేశారు అని అభినందించారు. సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి రవి, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై మహేశ్వర్ ప్రణాళిక ప్రకారం పని చేశారు అని అన్నారు. జిల్లా పోలీసు శాఖకు, జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపినారు. ఇలాంటి అతి పెద్ద జాతరకు పోలీసు బందోబస్తు చాల ముఖ్యం అని తెలిపినారు. ఈ ప్రతిష్టాత్మకమైన జాతర నందు ప్రభుత్వం, పోలీసు ఉన్నతాదికారుల సూచనల ప్రకారం 2000 మంది పోలీసు సిబ్బందిచే మూడు విడతలుగా 24 గంటలు, ఐదు రోజుల పాటు బారి బందోబస్తు నిర్వహించడం జరిగింది అని అన్నారు. పోలీసు శాఖ ముందస్తు చర్యలు, ప్రత్యేక ప్రణాళికతో జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, నేరాలు, ప్రమాదాలు జరగలేదు అని ఎస్పీ తెలిపినారు. మఫ్టీ టీమ్స్, క్రైమ్ టీమ్స్, టెక్నికల్ టీమ్స్, కమ్యూనికేషన్ విభాగం, షి-టీమ్స్, స్పెషల్ పార్టీలు, డాగ్



స్క్వాడ్స్, బాంబ్ స్క్వాడ్స్ ప్రోటోకాల్ ప్రకారం ఈ బందోబస్తు నందు విధులు నిర్వర్తించినారన్నారు. జాతర ప్రదేశంలో పోలీస్ కంట్రోల్ రూమ్ తో పాటు పోలీసు హెల్ప్ లైన్ సెంటర్స్ ఏర్పాటు చేసి భక్తులకు సేవలు అందించాం అన్నారు.జాతర ముగిసినందున జాతీయ రహదారి 65 పై వాహనాలు యధావిధిగా వెళ్తాయి అన్నారు. మళ్ళింపులు అన్ని పునరుద్ధరించడం జరిగినది అన్నారు. వాహనదారులు వేగంగా వెళ్లకుండా నిదానంగా వెళ్ళాలని ఎస్పీ సంప్రీత్ సింగ్ కోరారు.

# బోయినిపల్లిలో బీజేపీ ఎమ్మెల్సీ గెలుపు కోసం విస్తృత ప్రచారం

### మండల అధ్యక్షుడు ఎడపల్లి పర్శరాం, అధ్యక్షతన కార్యకర్తలకు దిశ-నిర్దేశం

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 21):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా కరీంనగర్- ఆదిలాబాద్ - నిజమాబాద్ - మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో ,మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్, అధ్యక్షతన ఎమ్మెల్సీ సన్నహక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా చొప్పదండి ప్రభారీ ( పట్ట భద్రులు) వైద రామనుజం, టీచర్ ప్రభారీ రవిప్రకాశ్, పాల్గొనడం జరిగినది. వారు మాట్లాడుతూ





ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.. గ్రామ గ్రామాన ఉన్న పట్టభద్రులను కలిసి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమై అంజిరెడ్డి, కి, ఉపాధ్యాయులతో మల్క కోమురయ్య, గెలుపు కై ఓటు వేసేలా ప్రణాళికలను రచించాలని బూత్ ప్రభారీలకు దిశా నిర్దేశం చేయడం జరిగినది. ఈ కార్యక్రమలో బూత్ ఇంచార్జ్ లు గుడి రవిందర్ రెడ్డి , బొంగాని అశోక్ గౌడ్ , పాలోజు రాజేంద్రప్రసాద్ ,ఉదారి నర్సింహా చారి, బూత్ ప్రభారీలు గంగాధర్ చారి, గంగాధర్ గౌడ్, అమిరిసెట్టి గంగయ్య, వేణు,స్వామికుమార్, రాజేశ్, రమేశ్, సారంపల్లి రాజు, జంగం లక్ష్మణ్, బాలయ్య, పర్సయ్య, స్వదేశ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, హన్మంత రెడ్డి, రజినీకాంత్, సాయికుమార్, అనిల్, నవీన్, వెంకటేశం, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# బోయినిపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం

### కార్యకర్తలకు దిశ-నిర్దేశం

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 21):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో నరేందర్ రెడ్డి,కే మా మద్దతు అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కి మాట ఇచ్చిన ప్రకారం బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు"కార్యకర్తలు, ఈ రోజు బోయినిపల్లి మండల కేంద్రంలో ఉమ్మడి నిజామాబాద్ -మెదక్ -ఆదిలాబాద్ - కరీంనగర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఏమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి, గెలుపు కొరకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారికి దిశ - నిర్దేశం చేసిన చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్. మేడిపల్లి సత్యం, ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# పల్లెల్లో లోపించిన పరిశుభ్రత

### గ్రామ పంచాయతీల అధికారుల నిర్లక్ష్యం సామాన్య ప్రజానీకానికి పరిశుభ్రత,శాపంగా మారింది.

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 21):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వేములవాడ నుంచి రత్నంపేటకు వెళ్లే రహదారి గుండా రామన్నపేట, రత్నంపేట మధ్యలో గల రోడ్డుకు ఇరువైపులా ఇక్కడున్న ప్రాంత ప్రజానీకం పరిశుభ్రత మీద అవగాహన లేక రోడ్డు వైపు చెత్తాచెదారం వేయడం వల్ల, చనిపోయినోళ్ల వస్త్రాలను కూడా రోడ్ల వెంబడి విచ్చలవిడిగా పడేయడం వల్ల ఈ ప్రాంతం గుండా వెళ్లే సామాన్య ప్రజానీకానికి దుర్గంధం వెదజల్లి దోమలు, విజృంభిస్తున్న కూడా ఈ ప్రాంత గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా రోగాల బారిన పడే అవకాశం ఉంటది కాబట్టి యుద్ధ ప్రాతిపదికన గ్రామపంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఇలా ఎక్కడపడితే అక్కడ వేయకుండా తగు చర్యలు చేపట్టేలచేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి గ్రామపంచాయతీలకు అధికారులకు ఆదేశాలు జారీ చేసి రహదారులకు ఇరువైపులా పరిశుభ్రంగా ఉండే విధంగా ఆదేశాలు జారీ చేయాలని బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ పక్షాన గురజాల శ్రీధర్ పత్రికముకంగా ప్రజల పక్షాన జిల్లా కలెక్టర్,కి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

# జె వి యల్ మెమోరియల్ అధ్వర్యంలో బల్లాలు పంపిణీ




**మఠంపల్లి, ఫిబ్రవరి 21,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామానికి చెందిన జవ్వాజి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారుడు జవ్వాజి నవీన్ వాళ్ళ నాన్నకు గుర్తుగా జె వి యల్ మెమోరియల్ ఏర్పటు చేసి ఆనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం యాతవాకిళ్ళ గ్రామంలో పెద్దమనుషులు కూర్చోడానికి వీలుగా పలు చోట్ల రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సిమెంట్ బల్లలు ఏర్పటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జవ్వాజి నవీన్ మాట్లాడుతు రాజకీయాలకు అతీతంగా మా నాన్న పేరు మీద పుట్టిన గ్రామానికి సేవా చేయాలన్నదే తన లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కల వెంకన్న , యూత్ కాంగ్రెస్ అద్యక్షులు మట్టపల్లి ప్రవీణ్ గౌడ్, మామిడి నాగయ్య మాజీ మత్స్య శాఖ కార్యదర్శి, జవ్వాజి శ్రీను,నర్రా శ్రీను, మామిడి గుర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత...కేసు నమోదు

**హుజుర్ నగర్, ఫిబ్రవరి 21,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను ఎస్ ఐ జి.ముత్తయ్య తన సిబ్బంది తో కలసి శుక్రవారం పట్టుకున్నారు. ఇందుకు సంభందించిఆయన మాట్లాడుతూ వివరాల మద్యాహ్నం మూడు ఘంటల సమయంలో నమ్మదగిన సమాచారం రాగా, సిబ్బందితో యుక్తముగా లింగగిరి గ్రామానికి వెల్లుచుండగా మార్గమద్యలో కాచవారిగూడెం స్టేజ్ వద్దకు రాగానే హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యరగొర్ల గంగరాజు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా లింగగిరి వాగు నుండి ఇసుక రవాణా చేస్తుండగా పట్టుబడి చేసి కేసు నమోదు పర్చనైనది. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**పిఓ, ఎపిఓ ,ఓపిఒ , యమ్ఒ లకు ఎమ్మెల్సీ ఓటింగ్ పై శిక్షణ తరగతులు నిర్వహణ .**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యత ప్రకారం ఈసిఐ వారి వైలెట్ స్కెచ్ పెన్నుతో మాత్రమే 1,2,3....నెంబర్లు/రోమన్ అంకెలు రాయాలి. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





**సూర్యాపేటజిల్లాప్రతినిధి, ఫిబ్రవరి 21,అస్త్రం న్యూస్ :** ఎన్నికల విధులను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశమందిరం లో ఫిబ్రవరి 27 న నిర్వహించబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పి ఓ, ఎ పి ఓ,ఓపిఒ,మైక్రోఅబ్జర్వర్ లకు నిర్వహించిన శిక్షణలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఫిబ్రవరి 27 నాడు నిర్వహించడం జరుగుతుందని ఎ ఒక్కరికి విధుల నుండి మినహాయింపు లేదని అందరు తప్పనిసరిగా హాజరు కావాలని విధుల పట్ల ఎవరు అలసత్వం వహించరాదు అని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పింక్ కలర్ బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహిస్తారని, బ్యాలెట్ పేపర్ పై ప్రాధాన్యత ప్రకారం ఎలక్షన్ కమిషన్ వారు ఇచ్చే వైలెట్ స్కెచ్ పెన్ తో మాత్రమే పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3.....%వ్ష% /రోమన్ అంకెలు సీరియల్ ప్రకారం వేయాలని,మధ్యలో అసంపూర్తిగా నెంబర్లు వేసిన, పేర్లు రాసిన, తెలుగు ఇంగ్లీష్ అక్షరాలతో రాసిన ఓటు చెల్లదు అని అన్నారు.ఫిబ్రవరి 26 నాడు ఉదయం 7 గంటల కే సిబ్బంది అందరు బ్యాలెట్ పంపిణి కేంద్రాలకి చేరుకోవాలని, అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రం కు సంబంధించి ఓటర్ల జాబితా,అన్ని ఫారం లు, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స్ లు, ఎలక్షన్ సామాగ్రి, ఇండెలీబుల్ ఇంక్ బాటిల్ లాంటివి అన్ని ఉన్నాయో లేవో జాగ్రత్తగా పరిశీలించి నిర్ధారణ చేసుకోవాలని లేకపోతె అధికారులకు తెలియపర్చాలని అన్నారు. సిబ్బంది ఎలక్షన్ సామాగ్రి తీసుకొని ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన బస్సు ద్వారానే ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి పి ఓ, ఏ పి, ఓ, ఇద్దరు ఓ పి ఓ లు అనే నలుగురు సిబ్బందిని కేటాయిస్తారని పి ఓ పోలింగ్ కేంద్రానికి మొత్తం సూపర్ వైజ్ చేయాలని,ఎ పి ఓ మార్క్డ్ కాఫీ కి ఇంచార్జి గా ఉంటూ పురుషులకి రెడ్ పెన్ తో అందరు లైన్ గీయాలనీ, స్త్రీ ఓటర్లకి అందరు లైన్ తో పాటు సీరియల్ నంబర్ టిక్ కొట్టాలని, థర్డ్ జెండర్ లకి అందరు లైన్ తో పాటు స్టార్ మార్క్ పెట్టాలని తెలిపారు.ఫస్ట్ ఓ పి ఓ ఎలక్షన్ కమిషన్ ఇండెలీబుల్ ఇంక్ తో ఎడమ చేతి చూపుడు వేలుపై చర్మం నుండి గోరు వరకు గీత గీయాలనీ అలాగే బ్లైయిండ్ ఓటర్లు వస్తే వారితో పాటు కంపానీయన్ ని అనుమతించి బ్లైయిండ్ వారికి ఎడమ చేతి చూపుడు వేలుకి , కంపానియన్ కి కుడి చేతి ఎడమ వేలుకు ఇండెలీబుల్ ఇంక్ తో గుర్తు పెట్టాలని అన్నారు.2వ ఎ పి ఓ బ్యాలెట్ పేపర్ కి ఇంచార్జి గా ఉంటారని ఓటర్ తో కౌంటర్ ఫైల్ మీద సంతకం /వేలు ముద్ర తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్ సూచించిన 16 డాక్యుమెంట్ల లో ఏదైనా అనుమతించవచ్చు అని ఓటర్ ఓటర్ కార్డు తెస్తే %వజా% అని, వేరే గుర్తింపు కార్డు తీసుకవస్తే చివరి 4 నెంబర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 27 నాడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం లో ఎలాంటి రాజకీయ ప్రచారాలు చేయరాదని, 200 మీటర్ల దూరం లో పోలింగ్ స్లిప్స్ ఇచ్చుకోవచ్చని తెలిపారు.పోటీ చేసే అభ్యర్థి ముగ్గురు ఎజెంట్స్ ని నియమించుకోవచు కానీ ఒక్కసారి ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందని మరో ఇద్దరు బయట ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాతో కూడిన ఫారం 7 %దీ% ని అతికించాలని ఉదయం 7:30 గంటలకు పోలింగ్ ఏజెంట్ లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించి వారి సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని చూపించి ఏజెంట్స్ సంతకాలు తీసుకొని బ్యాలెట్ బాక్స్ సీల్ చేసి 8:00 గంటలకి పోలింగ్ మొదలు పెట్టాలని సూచించారు.ప్రతి 2 గంటలకి ఒక్కసారి పోలైనా ఓట్లు సంఖ్యను పి ఓ డైరీ లో నమోదు చేసుకుంటూ ప్రిసైడింగ్ అధికారి పై అధికారులకి తెలియజేయాలనీ సాయంత్రం 4:00 గంటలకి ఓటు వేయటానికి పోలింగ్ కేంద్ర ఆవరణలో ఓటర్లు క్యూ లో నిల్చొని ఉంటే వారికి చివరి నుండి మొదటి వ్యక్తికి సీరియల్ ప్రకారం నెంబర్లు ఇవ్వాలని తెలిపారు.తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు మధ్యాహ్న సమయానికే వంద శాతం పోల్ అయినా కానీ సాయంత్రం 4:00 గంటల వరకు పోలింగ్ కేంద్రాలు మూసివేయకూడదని సాయంత్రం 4:00 గంటల తర్వాత ఎజెంట్స్ సమక్షంలోనే బ్యాలెట్ బాక్స్ లు సీల్ చేసి ఎజెంట్స్ కి ఫారం -16 ఇచ్చి ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ రిసీవింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు.ఫారం 14 ద్వారా ఛాలెంజ్ ఓటు నమోదు చేయాలని, ఫారం 15 ద్వారా టెండర్ ఓటు నమోదు చేయాలని, విజిటర్స్ ఎవరైనా వస్తే వారితో సంతకం తీసుకోవాలని, అధికారులు ఖచ్చితంగా ఐ డి కార్డులు ధరించాలని,పోలింగ్ కేంద్రం లోకి మొబైల్, ఆయుధాలు అనుమతి లేదని కంపార్ట్మెంట్ ని వీడియో తీయకూడదని కలెక్టర్ ఈ సందర్బంగా తెలిపారు.తదుపరి పి పి టి ద్వారా ఎలక్షన్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణ గురించి క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమం లో ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు, ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ పోలీసుల వేధింపుతలలేక బాలాజీ ఆత్మహత్యాయత్నం

హుజూర్ నగర్: ఫిబ్రవరి 21, అస్త్రం న్యూస్ : హుజూర్ నగర్ ఎక్సైజ్ పోలీసులు వేధింపులు భరించలేక శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం ప్రయత్నించిన రామచంద్రాపురం తండా వాసి హుజూర్ నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ముందే పురుగుల మందు తాగుతున్న చూస్తూ ప్రేక్షకుల పాత్ర పోషించిన ఎక్సైజ్ పోలీసులు సోయి కోల్పోయిన రామచంద్రపురం తండా వాసి ఆంబోతు బాలాజీ పరిస్థితి విషమం ప్రైవేటు ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు ఎక్సైజ్ అధికారుల వేధింపులు కారణంగా ఓ గిరిజన వాసి చావు బతుకు మధ్యలో చికిత్స పొందుతున్నాడు .ఎక్సైజ్ అధికారుల పనితీరుపై మండిపడుతున్న నాయకులు ప్రజా ప్రతినిధులు బాలాజీ నాయక్ కు ఏమైనా జరిగితే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.

## అక్రమ ఇసుక పట్టివేత

**మఠంపల్లి, ఫిబ్రవరి 21,(తెలంగాణ పత్రిక):** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం కు చెందిన భూక్య లక్ష్మణ్ అను వ్యక్తి ట్రాక్టర్ నందు అక్రమంగా ఇసుక రవాణా చే%ఓ%యుచుండగా మఠంపల్లి ఎస్సై బాబు పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు. కేవలం రెవెన్యూ, మైనింగ్ వారి అనుమతి ఉన్న వారు మాత్రమే ఇసుకను రవాణా చేయవలెను. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకొంతమన్నారు.

## మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ ఒక పరిష్కార వేదికగా నిలుస్తుంది

**జిల్లా సంక్షేమాధికారి సబితా**



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 20:** మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ ఒక పరిష్కార వేదికగా నిలుస్తుందని జిల్లా సంక్షేమాధికారి సబితా అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామం లో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమాదికారి మాట్లాడుతూ మహిళల తమ సమస్యలు ఏవైనా శుక్రవారం సభలో విన్నవించుకోవచ్చని సభానంతరం దరఖాస్తుల స్వీకరిస్తామని తెలిపారు. ప్రతి మహిళా గర్భిణీ బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరు కావాలని సూచించారు. సభలో పలు విషయాలు చర్చించుకోవడం ద్వారా మహిళల్లో మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు. అంగన్వాడీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది మరియు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఈ శుక్రవారము సభకు హాజరు అవుతారు. దీని వల్ల ఏవైనా సమస్యలు ఉంటే అప్పటికప్పుడే పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో జిల్లాలో మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని వీటిని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్ష అందుబాటులో ఉంటుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలు సృజనాత్మకతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డిఎంఎచ్ఓ వెంకట రమణ, ఎంపిడిఓ %=%. వేణు గోపాల్ రావు, అడిషనల్ డిఎచ్ఎంఓ సనా, సీడీపీవో కస్తూరి, ఏసీడీపీఓ నర్సింగా రాణి, ఎంపిఓ రాజు గోపాల్ రెడ్డి, సెక్రటరీ విజయ లక్ష్మి, వైద్యాధికారి అరుణా , ఐసిడిఎస్ సూపర్వైజర్ శశి కుమారి, రేణుకా, పోషణ అభియాన్ సిబ్బంది నాగరాజు, రోమిల్ల, శ్రీధర్, సఖి లక్ష్మి, డిసిపిఓ పర్వీన్, చైల్డ్ లైన్ సంపత్, డిఎచ్ఇడబ్లు శ్రీలత, గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు అంగన్వాడి టీచర్, మరియు ఆశా, ఎయన్ఎం పాల్గొన్నారు.

# సదరం సర్టిఫికెట్ల పై విచారణ సరే.అధికారులపై చర్యలేవి?

**సదరం సర్టిఫికెట్ల అవకతవకల్లో ఫోర్త్ క్లాస్ ఉద్యోగులను తొలగించి చేతులు దులుపుకున్న అధికారులు**

**తోలగించిమని చేబుతూనే మెడికల్ కాలేజీ లో అవకాశం ..**

**సూత్రదారులైన అధికారులపై చర్యలు శూన్యం ..ఎఐవైఎఫ్.రాష్ట్ర సహాయ కార్యదర్శి:బ్రాహ్మణపల్లి యుగేందర్**



**అస్త్రం ప్రతినిధి కరీంనగర్:** సదరం సర్టిఫికెట్ల అవకతవకలపై సంబంధించిన ప్రధాన సూత్రధారులైన అధికారులను సస్పెండ్ చేయాలని ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేంధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు తిక్కుంది. మేము చేసే పనులకు ఏమాత్రం లెక్క లేదు.. అన్న చందంగా వ్యవహారం ఉందన్నారు సదరం సర్టిఫికేట్లలో లక్షల రూపాయల కుంభకోణం జరిగిందని ఫోర్త్ క్లాస్ ఉద్యోగులనుండి అధికారుల వరకు విచారణ జరిపించాలని మొదటి నుండి ఏఐవైఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. అధికారు లందరూ లక్షల రూపాయలను పప్పుబెల్లంలా పంచు కున్నారని, కంచే చేను మేసిందని, ప్రశ్నించారు. పాత్రధారులు, సూత్రధారులు అందరూ ఆ శాఖలోనే ఉన్నారని ఆరోపించారు. ఒక డిపార్ట్మెంట్ వారు తప్పు చేస్తే వేరే డిపార్ట్మెంట్ అధి కారితో పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి స్తారని, కానీ దానికి విరుద్ధంగా ఈ విచారణ జరిగింద న్నారు. నిబంధనల ప్రకారం సదరం క్యాంపు 200 మందికి మాత్రమే స్లాట్ బుకింగ్ విధానం ఉంటుందని, కానీ దానికి భిన్నంగా హుజురాబాద్ లో సదరం క్యాంపు ఆకస్మికంగా నిర్వహించడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు నేతృ త్వంలో జరిగిన విచారణ కమిటీ గత యేడాది జనవరి 2021 నుంచి 2022 ఫిబ్రవరి వరకు విచారణ జరిపి కలెక్టర్కు నివేదిక సమర్పించిందని, కానీ హుజురాబా ద్లో జరిగిన సదరం సర్టిఫికెట్లపై విచారణ ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుప త్రిలో ఇద్దరు కంప్యూటర్ ఆపరేట్లు లక్షల రూపాయలు వసూలు చేశారని,వారితో పాటుగా సంబంధిత అధికారులు కూడా ఉన్నారని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి వెనుక ఉన్న సూత్రదారులను బయటకు లాగాలన్నారు. సదరం సర్టిఫికెట్ల లో లక్షల రూపాయలు చేతులు మారాయని కాని అధికారులు ఫోర్త్ క్లాస్ ఉద్యోగులను తొలగించి చేతులు దులుపుకున్నారన్నారు సూత్రధారులను సస్పేండ్ చేసే వరకు వదలేది లేదని యుగేంధర్ హేచ్చారించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించండి

అస్త్రం ప్రతినిధి:ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచనల మేరకు మండల అధ్యక్షులు భూంపల్లి రాఘవ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు బిగుళ్ల విజయ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని అన్నారు ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ యాస తిరుపతి మాట్లాడుతూ పట్టభద్రుల వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు ఉట్కూరి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించగలరని కోరడం జరిగింది. మరియు పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి పోలింగ్ స్లిప్పులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్. మాజీ ఎంపీటీసీ. దొమ్మాటి కిషోర్ గౌడ్. మాజీ ఉపసర్పంచ్. ఉమ్మారెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. బిగుళ్ల తిరుపతి. నక్క మహేష్. చెక్కిళ్ళ సత్యనారాయణ.తదితరులు పాల్గొన్నారు.



7
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 22 -2-2025





# చెత్తను సంపద రూపంలో సృష్టించాలి

### ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు

### తడి చెత్త, పొడి చెత్త సేకరణపై అవగాహన ర్యాలీ

### చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్వహణపై శిక్షణ

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** చెత్తను సంపద రూపంలో సృష్టించాలని, ప్రతి ఇల్లు స్వచ్ఛత నిలయం కావాలని ఎంపీడీఓ ఎం.వీ సువర్ణరాజు అన్నారు. ఇంటిలో ప్రతి రోజు పేరుకునే వ్యర్థాల్లో తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి వీధుల్లోకి వచ్చే క్లాప్ మిత్రలకు (హరిత రాయబారులకు) అందజేయాలన్నారు. ఇలా చెయ్యడం ద్వారా ప్రతి ఇంటితో పాటు ఇంటిలో నివశించే వారంతా కొంత వరకుఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్వహణపై మండల స్థాయి శిక్షణా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ శిక్షణాకార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నాలుగురోడ్ల ప్రధాన కూడలిలో మానవ హారంగా ఏర్పడి స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ సాధనకు పాటుపడదామంటూ అందరు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో జరిగినఒక రోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో సేకరించిన తడి చెత్త, పొడిచెత్త ద్వారా వర్మీకంపోస్టు (సేంద్రియ ఎరువు)తయారు చేసి, దానిని విక్రయించడం ద్వారా పంచాయతీ ఆదాయాన్ని ఏ విధంగా సమకూర్చుకోవాలో సూచించారు. మండలంలోని అన్ని సంపద కేంద్రాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శుల్ని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి పంచాయతీ ఈఓ కె.సుధాకర్ బాబు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ వి.పి.వి. త్రినాధరావు, ఎల్. లింగన్న, జామి అప్పారావు పాల్గొన్నారు.

# మన్యంలో మొదలైన మంచినీటి ఎద్దడి

### అధికారులు అప్రమతం వహించండి

### బీసీవై పార్టీ జిల్లా ఇంఛార్జి రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో రాజన్



**మాడుగుల అస్త్రం ప్రతినిధి:** వేసవి మొదలవడంతో ఏజెన్సీ గిరిజన పల్లెలో మంచి నీరు కొరత రోజురోజుకీ ఎక్కువ అవుతుందని బీసీవై పార్టీ జిల్లా ఇన్చార్జ్, రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలో రాజన్ ఆవేదన వ్యక్తపరిచారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జల జీవన్ మిసన్ ద్వారా కొని గ్రామాలకు ట్యాంకులు నిర్మాణం చేసి నీరు సరఫరా చేసినప్పటికీ కొన్ని గ్రామాలలో నీరు రాణి కుళాయిలు దర్శనం ఇస్తున్నాయని, మరమ్మతులు చేసి నీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని కోట్లాది రూపాయలు వెచ్చించినప్పటికీ గిరిజన ప్రాంతంలో పూర్తి స్థాయిలో నీరు అందించలేపోతున్నారన్నారు ఇది ముమ్మాటికీ ఐటీడీఏ అధికారులు నిర్లక్ష్యమేనని అనేక గ్రామాల్లో నేటికీ ఊట నీరు మీదనే ఆధారపడి బ్రతుకుతున్నారని, తద్వారా అనేక రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు.కూటమి ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధుల వినియోగం ఖర్చులు పట్ల సత్వరమే పర్యవేక్షణ చేసి అవతకలకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్ల గడిచినప్పటికి గిరిజన గ్రామాల్లో అభివృద్ధి మాట దేవునికే తెలియాలి కానీ కనీసం దాహం తీర్చుకునేందుకు మంచినీరు సైతం మందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. గిరిజన ప్రాంతంలో మంచి నీటి సమస్య పరిష్కారంపై ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక శ్రద వహించాలని కోరారు. కొన్ని గ్రామాల్లో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి నప్పటికీ మంచినీటి ట్యాంకులు, కొళాయిలు దిష్టిబొమ్మల దర్శన మిస్తున్నాయి కానీ నీరు సరఫరా కాలేదని ఆయన విచారణ వ్యక్తపరిచారు. వీటిపై ప్రభుత్వం విచారణ చేపట్టి ఉపయోగం లోకి తీసుకువచ్చి ప్రజలకు అద్దె చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# దేవరాపల్లి వైసీపీ మండల అధ్యక్షుడిగా బాబురావు

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండల వైసీపీ అధ్యక్షుడుగా బోయిల కింతాడ గ్రామ సర్పంచ్ బూరె బాబురావు రెండవసారి నియమితులయ్యారు.మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల నాలుగుమండలాలకు వైసీపీ అధినేత,మాజీ సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డిఅధ్యక్షులను నియమించారు.



మాడుగులమండలాధ్యక్షుడుగా వేమవరపు రామధర్మజ, చీడికాడ మండలానికి గొల్లవిల్లి రాజబాబు, కె.కోటపాడుమండలానికి రెడ్డి జగన్మోహన్ పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. బాబురావు నియామకం పట్ల మండల వైసిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. తన సేవలను గుర్తిస్తూ మండల అధ్యక్షుడిగా నియమించిన పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి, మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడుకు బాబురావు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం

**రోలుగుంట అస్త్రం ప్రతినిధి :** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన సుర్ల శ్రీనుకు రోలుగుంట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణ (వార్డు కార్యదర్శి)శుక్రవారం హాస్పిటల్ కి వెళ్లి శ్రీనుకు పరామర్శించి అయన క్షేమ సమాచారలను తెలుసుకొని తొందరగా కోలుకోవాలని కోరారు.తన సేవా కార్యక్రమంలో భాగంగా సొంత నిధులలోతన వంతుగా 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.తన మిత్రులకు శ్రేయోభిలాషులకు శ్రీనుకు తోచినంత సహాయం అందించాలని కోరారు.





## కొయ్యూరు మండలం కాకరపాడు గురుకుల కళాశాలలో వీడ్కోలు సభ.

**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** కొయ్యూరు మండలం కాకారపాడు గురుకుల జూనియర్ కళాశాలలో వీడ్కోలు సభ అంగ రంగా వైభవంగా నిర్వహించారు.విద్యార్థులు అందరూ డ్యాన్స్ లు చేస్తూ,మొదటిసంత్సర విద్యార్థులు రెండవ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలిపారు.కళాశాల ప్రధాన అధ్యాపకులు ఎస్ జగన్నాథరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా పరీక్షలు వ్రాసి తల్లి,తండ్రులకు కళాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రధాన అధ్యాపకులు తో పాటు మిగతా బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## సంపద తయారీపై దృష్టి సారించండి

### తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించండి ..ఎంపీడీవో ఆంజనేయులు

**చోడవరం అస్త్రం ప్రతినిధి:** తడి పొడి చెత్త వేరుగా సేకరించడమే కాకుండా సంపద తయారీపై దృష్టి సారించాలని పంచాయతీ సిబ్బందికి ఎంపీడీవో ఆంజనేయులు ఆదేశించారు. శుక్రవారం వెంకన్నపాలెంలో, గ్రామపంచాయతీ కార్యదర్శులు, క్లాప్‌మిత్ర (స్వీపర్‌లు) తడి చెత్త పొడి చెత్త , సేకరించుట పై అవగాహన సదస్సు నిర్వహించారు , అందులో బాగం గా పురవీధుల్లో తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి పంచాయతీ కార్యదర్శులు పంచాయితీ ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పిసా శిక్షణ తరగతులు పరిశీలించిన గిరీష్ కుబీర్

**ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి:** మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలోజరుగుతున్న పీసా శిక్షణా తరగతుల కార్యక్రమంలో గిరీష్ కుబీర్, అఖిల భారత్ గిరిజన హక్కుల మార్గదర్శకులు సంజయ్ కులకర్ణి అఖిల భారత్ హిత్రక్ష్ ప్రముఖ్ ప్రసాద్ డిటిసి సామర్లకోట ఫ్యాకల్టీ బి. మోహన్ రావు ప్రముఖ న్యాయవాది పరిశీలించారు. సదర కార్యక్రమంలోని వక్తలు మాట్లాడుతూ గిరిజనాభివృద్ధికి పిసా చట్టం ఆవశ్యత ప్రాధాన్యత అంశాలను గురించి చక్కగా వివరించారు ఈ కార్యక్రమం ఏర్పాటుపై హాజరుకాబడిన వక్తలను సంతోషం వ్యక్తపరిచినారు ఇదే స్ఫూర్తితో ముందుకు కొనసాగవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వి .సూర్యనారాయణ మూర్తి మండల పరిషత్ అభివృద్ధికారి సిబ్బంది వి చిన్నాన్న విస్తరణాధికారి ఎల్ సింహాచలం పంచాయతీ కార్యదర్శి ఎన్ఎస్సి సత్యరంజన్ పంచాయతీ కార్యదర్శి డి ప్రవీణ్ పంచాయతీ కార్యదర్శి గలిత్ పంచాయతీ కార్యదర్శి టి.సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శి కే రామారావు కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.




# రీ-సర్వే సమాచారాన్ని ప్రజలకు ముందుగానే తెలియజేయాలి

### దాకమర్రిలో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

### సచివాలయం ఆకస్మిక తనిఖీ, గ్రామంలో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని ఆదేశాలు





**విశాఖపట్టణం భీమిలి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో:** రీ-సర్వే చేపట్టబోయే గ్రామాల్లో రైతులకు ముందస్తు సమాచారం అందించాలని, నిబంధనల మేరకు సంబంధిత నోటీసులు జారీ చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. భీమునిపట్నం మండల పరిధిలోని దాకమర్రి గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను స్థానిక అధికారులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. పొలాల్లో కలియతిరిగిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీసర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను సేకరించారు. భూముల పరిరక్షణ, సరిహద్దుల గుర్తింపు, దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చేపడుతున్న ఈ ప్రక్రియకు రైతులు పూర్తి సహకారం అందించాలని, దగ్గరుండి సర్వే చేయించుకోవాలని సూచించారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని అధికారులు, సిబ్బంది ప్రక్రియను కొనసాగించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**సచివాలయం ఆకస్మిక తనిఖీ**

క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా దాకమర్రి గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ నుంచి అందుతున్న సేవలపై ఆరా తీశారు. సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అని రికార్డులను తనిఖీ చేశారు. ప్రజల నుంచి వస్తున్న వినతులు, అందిస్తున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని, వారి నుంచి వచ్చే వినతులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఎంపీడీవోకు సూచించారు. క్షేత్రస్థాయి సిబ్బంది పారిశుద్ధ్య చర్యలపై దృష్టి సారించాలని, ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. పర్యటనలో ఆయన వెంట భీమునిపట్నం తహశీల్దార్ రామారావు, ఎంపీడీవో, సర్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం 22 -2-2025

# ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేయని రెవెన్యూ అధికారులు

## 1/70 చట్టానికి వెన్నుపోటు పొడుస్తున్నా రెవెన్యూ అధికారులు.

## హుకుంపేట తహసిల్దార్ కను సన్నల్లో భారీ భూమాపియా అక్రమ నిర్మాణాలు

## కలెక్టర్ తక్షణమే చర్య తీసుకోవాలి?.. పాచి పెంట చిన్నస్వామి

**డుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీకార్యాలయంలోశుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశం లోఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచిపెంట చిన్నస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తామని గత పది రోజుల క్రిందట ప్రకటన చేసిన ముఖ్యమంత్రి ప్రకటనకు విలువ లేకుండా గిరిజన ప్రాంత తాహ సిల్దార్లకు ఎటువంటి భయము భక్తి లేకుండా ముఖ్యమంత్రి ఆదేశాలను బేఖాతరు చేస్తూ 1/ 70 చట్టం పటిష్టంగా అమలు చేయవలసిన బాధ్యతను మరిచిపోయి గిరిజన హక్కులు చట్టాలకు వెన్నుపోటు పొడుస్తున్నారని, సుమారు రెండు నెలల క్రితం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ఉకుంపేట మండలములో పర్యటించి తహసిల్దార్ కి భారీ అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎమ్మెల్యే ఆదేశాలు కూడా బేఖాతరు చేస్తూ తహసిల్దార్ కను సన్నల్లోనే భారీ భూమాపియా అక్రమ కట్టడాలకు ప్రోత్సహిస్తున్నారన్నారు. ఆదివాసులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు చట్టాల పైన ఒక బాధ్యత గల గిరిజన ప్రాంత రెవెన్యూ అధికారులు 1/70 చట్టం గిరిజనుల కవచం లాంటి చట్టాన్ని తూట్లు పొడుస్తూ గిరిజనేతురులకు అండగా నిలబడడం చాలా దుర్మార్గమన్నారు.కొయ్యూరు మండలంలో చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు తాహసిల్దార్ ఎల్ పి సీలు ఇస్తామని ప్రకటించడం ఎంతవరకు సమంజసం ఇది చాలా దుర్మార్గమని దీనిని కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నామన్నారు.అరకు పార్లమెంటు పరిధిలో తక్షణమే అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాలని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటనను విలువను



గౌరవించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ తక్షణమే రంగంలో దిగి హుకుంపేట అరకు లోయ అనంతగిరి పెదబయలు ముంచంగిపుట్టు తదితర అన్ని మండలాల కేంద్రాలలో జరుగుతున్న అక్రమ కట్టడాలను నిలుపుదల చేసి ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసి అక్రమ కట్టడాలు కూల్చాలని గిరిజన హక్కులు చట్టాలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు అల్లూరి జిల్లా పార్లమెంటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాంగిగంగాధర్ పాల్గొన్నారు.



# ట్యూషన్ సెంటర్ కాదు ప్రభుత్వ పాఠశాలే...

**ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి:** ప్రతి ఒక్కరికి కనిపిస్తున్న దృశ్యం చూస్తే ట్యూషన్ సెంటర్ అనుకుంటారు కానీ అది ప్రభుత్వ పాఠశాల అంటే ఆశ్చర్యపోక తప్పదు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల కిలగాడ పంచాయతీ తడిగిరి గ్రామం లో గిరిజన సంక్షేమ పాఠశాల లో పదిమంది విద్యార్థులు పాకలోనే చలి ఎండ వర్షం తట్టుకొని కూర్చొని ఉపాధ్యాయులు నేర్పించే విద్యను అభ్యాసిస్తున్నారు. ప్రభుత్వాలు సంబంధించిన అధికారులు పాఠశాల భవనాలు లేని పాఠశాలలను గుర్తించి భవనాలు పూర్తిస్థాయి నిర్మాణాలు చేపట్టకపోవడంతో గిరిజన విద్యార్థులకు పాకలోనే విద్యాబుద్ధులు నేర్చుకునే దుస్థితి నెలకొంది. ప్రధాన రహదారి మార్గాన్ని ఆనుకొని ఉన్న తడిగిరి పాఠశాల కావటంతో అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని దాని వైపు దృష్టి సారించిన కోవటం తో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థుల సౌకర్యార్థం పక్క పాఠశాల భవనం నిర్మాణం చేపట్టి విద్యార్థిని విద్యార్థులకు సౌకర్యాలు కలవకుండా చదువుకునేందుకు పూర్తిస్థాయివస్తులు కల్పించాలని విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు, స్థానికులు కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యం

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రఘువర్మ ను గెలిపించాలి,

## కిడారి. శ్రావణ్ కుమార్:



**డుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి:** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం,కొత్తూరు పంచాయతీ,శివలింగ పురం గ్రామం,లో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయలను కలిసి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సి అభ్యర్థి పాకలపాటి రఘువర్మ గెలుపు కు కృషి చేయాలనీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు.ఈ సందర్భం గా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని అందుకే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మేధావులు గెలిపించాలని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావూస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరి ఉన్నారని. ఉద్యోగస్తుల సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వం పై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బుజ్జి బాబు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, క్లస్టర్ ఇంచార్జ్ జోగులు, సాయిరాం, యూనిట్ ఇంచార్జులు అమ్మన్న, ద్రౌపది,నూకరత్నం, బిడ్డ లక్ష్మణ్, దేముడు, సమర్థి దొన్ను, హరి, బూత్ ఇంచార్జ్ దీన, మాజీ సర్పంచ్ దొన్ను పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గౌరమ్మ సారె ఊరేగింపు



**చోడవరం అస్త్రం ప్రతినిధి :** ఉత్తరాంధ్ర కల్పవల్లి చోడవరం చిన్న బజార్ జంక్షన్లో వేంచేసిన శ్రీ గౌరీ పరమేశ్వరులు సంబరం సందర్భముగా శుక్రవారం అమ్మవారికి మహిళలు, భక్తులు చీర, సారె ఊరేగింపుగా తీసుకువచ్చారు. మేళ తాళాలతో పట్టణంలోని పురవీధుల్లో ఊరేగించి సారెను అమ్మవారికి సమర్పించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే చోడవరం గౌరమ్మ సంబరానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ స్థాయిలో తరలి వస్తారు. భక్తులకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శనివారం జరిగే గౌరమ్మ సంబరానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపారు.

# ఎర్రచెరువులలో సందడిగా పప్పు దినుసుల పండగ

**జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి :** మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో రైతులు పండించే పప్పు దినుసుల పంటలకు ప్రతి ఏటా ఒక రోజున పంటకు పండగను గిరిజన సంప్రదాయాల ప్రకారం జరుపుతుంటారు.గూడెం కొత్త వీధి మండలం లక్కవరం పేట పంచాయతీ పరిధి ఎర్ర చెరువులు గ్రామంలో పప్పు పండగ సందర్భంగా ఎంపీటీసీ మొట్టడం సత్యనారాయణ గృహంలో సంకుదేవుడును దంపతులిద్దరూ భక్తిశ్రద్ధతో పూజలు నిర్వహించారు. రైతులు పండించిన పప్పు దినుసులు ను పూజారి గ్రామస్తులు సేకరించి ఆ పప్పులను ఉడికించి గ్రామ దేవత సంకుదేవుడు కు గ్రామ పూజారి భక్తి శ్రద్ధతో పూజించి పప్పులతో ఆ సంకుదేవుడుకు సమర్పిస్తారు అనంతరం గ్రామంలోప్రతి ఇంటింటికి సంకుదేవుడును ఉయ్యాలగా తీసుకువెళ్తానప్పుడు పప్పు పండగ సందడి మొదలవుతుందిన్నారు.గిరిజనులు భక్తి శ్రద్ధతో సంకుదేవుడును పూజించి ధూప,దీప నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలు కొడుతారు.ఉడికించిన పప్పుఅన్నంను ప్రతి ఇంటింటికి గ్రామ పూజారి అందజేస్తారు.గ్రామంలోపప్పు పండగసందడి తో గ్రామస్తులు ఆనందంలో మునిగారు.





# సంప్రదాయాలు,మైనింగ్ అటవీ హక్కులపై అవగాహన అవసరం

## రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్( ఏపీఎస్ఐఆర్డి )జె. రామనాథం

**జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రంలోనిఎంపీడీవో కార్యాలయంలో ఎస్.హెచ్ జి మహిళాసంఘాలకు పేసాచట్టంపై నిర్వహిస్తున్న అవగాహన శిక్షణ కార్యక్రమాలలో శుక్రవారం రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్(ఏ పీ ఎస్ ఐ ఆర్డి) జె.రామనాథం, విశాఖపట్నం జిల్లా డిటిఎమ్ చిన్నారావ్ పాల్గొని సభ్యులకు పేసా చట్టంపై అవగాహన కల్పించారు.గ్రామ సభలో పేసా గ్రామ సభకు ఉన్నటువంటి విశిష్టతను గురించి వివరించారు.గిరిజన హక్కులు,సంస్కృతి సంప్రదాయాలు,మైనింగ్, అటవీ హక్కుల పరిరక్షణ వంటి హక్కులు ఈ చట్టంలో పొందపరచడం జరిగిందని వివరించారు.మాదకద్రవ్యాల వినియోగం నిషేధం,మద్యపాన నిషేధం వంటి వాటిని నియంత్రించడానికి ఈ చట్టానికి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈఓపిఆర్డి పాపారావు,ఎట ఇమ్మానియేల్,పంచాయతీ కార్యదర్శిలు అరుణ్ కుమార్,శివ,ఎస్.హెచ్.జి సంఘలసభ్యులు పాల్గొన్నారు.

# మెనులో నాణ్యత కూడిన భోజనం అందించాలి: తహసిల్దార్ రామకృష్ణ

**జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి :** మండలంలోని ఆర్ వి నగర్ బాలికల పాఠశాలను సందర్శిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,మెనులో నాణ్యత పాటించకపోతే ఖటిన చర్యలు తీసుకుంటామని గూడెం కొత్త వీధి తహసిల్దార్ టి రామకృష్ణ అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు శుక్రవారం ఆర్.వి నగర్ బాలికల ఆశ్రమోఉన్నత పాఠశాలను సందర్శించి ఆయన వసతి గృహ నిర్వాహకులకు పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని పలు సూచనలు చేశారు.మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆర్వో ప్లాంట్ మరమ్మత్తు పనులను పరిశీలించి,వసతి గృహాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలన్నారు. పదిమంది విద్యార్థుల కంటే తక్కువ ఉన్న పాఠశాలలను విలీనం చేసే జీవో నెంబర్ 117



గురించి ఉపాధ్యాయులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊలం చిన్నయ్య పడాల్,డిప్యూటీ వార్డెన్ దమయంతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద గిరిజనులకు చీరలు పంపిణి: కృష్ణకుమారి

**డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి :** మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కే కృష్ణకుమారి, శుక్రవారం డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయితీ లివిటి పుట్ గ్రామ గిరిజన మహిళలకు ఉచిత చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న నిరుపేద ప్రజలకు తినడానికి తిండి కట్టుకునే బట్ట దొరకని పరిస్థితుల్లో ఎందరో పేదవాళ్లు జీవనం సాగిస్తున్నారు. చాలామంది కుటుంబ పోషణకు కష్టాత్తరంగా మారి అనేక ఇబ్బందులు పడుతున్నావారున్నారు .ఆ విషయాన్ని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు, ప్రస్తుత సమాజంలో ఉన్న యువతీ యువకులు వారి వారి ఆదాయన్ని బట్టి పేద వారికీ ఆర్ధికంగాఎంతో కొంత ఆర్థిక సహాయం అందిస్తే సమాజం మరింత మెరుగుపడుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.సమాజంలో ఎవరికైనా కలిగింది లేనివారికి కొంత సహాయం చేస్తే దేవుడు వారి కుటుంబానికి మేలు చేస్తాడు అని తన మనసులో మాటను తెలియపరిచింది .ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
9
మన్యం | శ్రీకాకుళం
విజయనగరం
శనివారం 22 -2-2025

# ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గం సమావేశం



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ గెలుపే లక్ష్యంగా కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. మూడు మండలాల కూటమి మండల పార్టీ అధ్యక్షులు కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. కొవ్వూరు నియోజవర్గ మూడు మండల పట్టభద్రుల ఓటర్లకు 30 మంది ఒకపిఓసి మెంబర్లకు కూటమి నాయకులకు కార్యకర్తలకు సీనియర్ తెలుగుదేశం నాయకులు ఆంధ్ర షుగర్ జేఎండి పెండ్యాలఅచ్చిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూటమి అభ్యర్థి రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో నుండి వైసిపి పార్టీకి పతనం మొదలైందని నియోజవర్గంలో ఉన్న పట్టభద్రుల ఓటర్లందరినీ కలిసి కూటమి అభ్యర్థికి ఓటు వేయించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన కూటమి నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని బాధ్యత కూటమి నాయకులుకార్యకర్తలు తీసుకోవాలని గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా చేద్దామనుకున్నా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం విఫలమైందని తెలుగుదేశం పార్టీకి శాసనమండలిలో ఎక్కువ సభ్యులు ఉండటం వలన బిల్లు పాస్ కాలేదని తెలియజేశారు. ఇప్పుడు శాసనమండలిలో సభ్యులను పెంచుకోవాలని కూటమి అభ్యర్థి గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు . ఈ కార్యక్రమానికి తెలుగుదేశం నియోజవర్గ పరిశీలకులు శ్రీధర్, ఎమ్మెల్సీ పరిశీలన కోట్ని బాలాజీ, దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నగడ్డ సుబ్బారాయి చౌదరి, కో–ఆపరేటర్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపాట్ల శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని,మద్దిపట్ల సురేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## జాతరలోఅవంచానియా సంఘటనలు జరగకుండా చూడాలి: సీఐ.ఎల్ హిమగిరి

**దుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి :** అల్లూరి జిల్లా మహాశివరాత్రి సందర్భంగా మీడియా మిత్రులకు అరకు సీఐ హిమగిరి, మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,జాతరలో ఎలాంటి గొడవలు ఆ సాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు.డుంబ్రిగుడ మండలంలో కురిడీలు ఈనెల 26 తేదీ నుంచి మహాశివరాత్రి జాతర నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం సిఐ హిమగిరి ఆలయ కమిటీ సభ్యులతో సమావేశంలో జాతర ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.

## రైతులక్షేమం కోసంముందుకు సాగుతున్న బాబు నాయక్

**మఠంపల్లి, ఫిబ్రవరి21,అస్త్రం న్యూస్ :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్యతండా కు ఆయుకట్టు చివరివరకు సాగునీరు వస్తున్నప్పటికి కాలువలో నాచు పేరుకు పోవడంతో పొలాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం రైతుల ద్వారా తెలుసుకొన్న తండా కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాలోతు బాబు నాయక్ తన స్వంత ఖర్చులతో కూలీలను ఏర్పాటు చేసి నాచును తొలగించడం జరిగింది. ఈసందర్భంగా పలువురు గిరిజన రైతులు మాట్లాడుతూ రైతు కష్టం తెలిసిన రైతుబిడ్డ మాలోతు బాబు నాయక్ అని అలాంటి వ్యక్తి తమ తండా వాసి కావడం తమ అదృష్టంఅని అన్నారు. ప్రతి విషయంలో బాబునాయక్ కు తాము అండగాఉంటామన్నారు.



## సామాజిక న్యాయమా నువ్వెక్కడ????

**టిడిపి, వైసీపీలో మండలపార్టీ అధ్యక్షులుగా ఎస్సి, ఎస్టీలకు తావులేదు !!!**

**ఎస్సి, ఎస్టీలకు పెద్దపీఠ అంటారు పెద్దరికాన్ని మాత్రం ఇవ్వరు ???**



కనిగిరి అస్త్రం ప్రతినిధి : సామాజిక న్యాయమా నువ్వెక్కడ అనే విధంగా రాజకీయ పార్టీలు వారి పార్టీ పదవులు పంచుకుంటున్నారు. సామాజిక న్యాయమంటే అన్ని కుల మతాలను ఒకటిగా చూడటం. అది ప్రస్తుతం సమాజంలో ఆచరణకు నోచుకోవడంలేదనే చెప్పడానికీ నిదర్శనమే టిడిపి, వైసీపీ మండలపార్టీ అధ్యక్షుల నియామకమే ఒక ఉదాహరణఅని చెప్పవచ్చు .నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉండగా టిడిపి హనుమంతునిపాడు, వెలిగండ్ల, పిసి పల్లి,పామూరు మండలాల్లో కమ్మ, రెడ్డి అంటే ఓసిలకు, కనిగిరి, సీఎస్ పురం మండలాల్లో బీసి కులాలకు చెందిన వారిని నియమించింది. ఇందులో ఒక్క మండలంలో కూడ ఎస్సి,ఎస్టీ లకు సంబందించిన వారిని పార్టీ అధ్యక్షులుగా నియమించలేదు. టిడిపి ఎస్సి, ఎస్టీలకు కేటాయించకపోయిన కనీసం బీసిల కన్నఅవకాశం ఇచ్చింది. కాని వైసీపీ అయితే ఎస్సి,ఎస్టీ,లకు తరువాత బిసిలకు కూడ ఎగనామం పెట్టింది. నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల్లో ఓసి సామాజిక వర్గానికి చెందిన వారినే నియమించడంతో విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.ఎస్సి, ఎస్టీ, బీసీలు వైసీపీ ఇంచార్జికి కంటపటం లేదా అనే వాదన మొదలైంది.టిడిపి, వైసీపీ పార్టీలు దళితులను ఓట్లకోసం పావుల వాడుకుంటున్నారనేది స్పష్టంగా ఇట్టే అర్థమవుతుందనక తప్పదు.

## 600 కేజీల గంజాయి పట్టివేత

**8 మంది నిందితులు అరెస్ట్,**

**ఓ స్విఫ్ట్ డిజైర్ కారు, 2 మోటార్ సైకిళ్ళు స్వాధీనం**

**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**





**పాయకరావుపేట, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ నుంచి తమిళనాడుకి గంజాయి తరలిస్తు న్న ముఠాను పాయకరావుపేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం డిఎస్పీ పోతురెడ్డి శ్రీనివాసరావు పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. పాయకరావుపేట పోలీస్టేషన్ పరిధి గోపాలపట్నం సమీపంలోని సూదికొండ అటవీ ప్రాంతంలో గంజాయి నిల్వ చేసి ఉందన్న సమాచారంతో పాయకరావుపేట పోలీసులు దాడి చేసి 5గురు నిందితులను అదుపు లోనికి తీసుకున్నారు. వారి వద్ద నుండి 600 కేజీల గంజాయితోపాటు స్విఫ్ట్ డిజైర్ కారు, 2 మోటార్ సైకిళ్ళు, 8 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా వారు తెలిపిన సమాచారంతో పాయకరావుపేట సమీపంలోని పి.ఎల్.పురం జంక్షన్ వద్దనున్న హెూటల్లో మరో ముగ్గురు నిందితులను అదుపు లోనికి తీసుకుని స్టేషన్ కు తరలించారు. వీరిలో ప్రధాన నిందితుడు పాయకరావుపేట మండలం గుంటపల్లి గ్రామానికి చెందిన పాత నేరస్తునిగా పోలీసులు నిర్ధారించారు. ఇతనిపై గతంలో 6 గంజాయి కేసులు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో 8 మందినిందితులను అరెస్ట్ చేశామని, పరారీలో వున్న మరో ఇద్దరి నిందితులు, గంజాయి తరలించిన బొలెరో వాహనం కొరకు పోలీసులు గాలిస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. స్వాధీనం చేసుకున్న 600 కేజిల గంజాయి విలువ మార్కెట్లో సుమారు 30 లక్షల రూపాయలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. అనంతరం ఈ కేసులో కీలకపాత్ర పోషించిన నర్సీపట్నం డిఎస్పీ శ్రీనివాసరావు, పాయకరావుపేట ఇన్స్పెక్టర్ అప్పన్న, ఎస్సై పురుషోత్తంతో పాటు సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# మండలం లో వైన్స్ యజమానులు ఎక్కువ లాభాలకు బెల్ట్ షాప్ వాళ్ళను ప్రోత్సహిస్తున్నారు??

**మద్యం షాపులను తలపిస్తున్న బెల్ట్ షాపులు??**

**ఎక్కువ డబ్బులు కమిషన్ల కోసం బెల్ట్ షాపులను ప్రోత్సాహిస్తున్న**

**బోయినిపల్లి వెంకటేశ్వర వైన్స్**

**పట్టించుకొని అధికారులు????**

**బోయినిపల్లి (అస్త్రం న్యూస్,ఫిబ్రవరి 21):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని వెంకటేశ్వర వైన్స్ యాజమాన్యం రాత్రి సమయం లో బెల్ట్ షాప్ లకు మందు పంపించి ఎక్కువ ధరతో అమ్మిపిస్తూ బెల్ట్ షాప్ వాళ్ళను ప్రోత్సహిస్తున్నారు.బెల్ట్ షాప్ వాళ్ళు గ్రామాల్లో కిరాణా షాపుల ముసుగులో విచ్చలవిడిగా ప్రతిరోజు మద్యం అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తూ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న వైన్స్ యాజమాన్యం , అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు?, సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు?? అని బోయినిపల్లి మండల ప్రజలు అంటున్నారు. గ్రామాలలోని బెల్ట్ షాపులలో విరివిగా మద్యం లభించడంతో యువకులు మద్యానికి బానిసలై, వాళ్ళ భవిష్యత్తును కోల్పోతున్నారు.కాని సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా నామమాత్రంగా తనిఖీలు చేస్తూ, బైండోవర్ చేసి వదిలేస్తుండడంతో బెల్ట్ షాప్ నిర్వాహకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది అని గ్రామాల్లోని మహిళలు అంటున్నారు. మండలం లో బెల్ట్ షాపుల దందా డబ్బుల సంపాదనకు మాఫియాగా మారింది , ఉన్నతాధికారులు మౌనం వహించడం వెనుక అసలు మతలబు ఏమిటో అంతుచిక్కడం లేదు????? బోయినిపల్లి మండలంలోని లిబూరుగుపల్లిలికొరేంలివిలాసాగర్ లికోదురుపాకలిమానువాడలివెంకట్రావుపల్లిలిగ్రామలలో ఒక్క ఊరులో 5నుండి6 బెల్ట్ షాపులు రాత్రి పగలు అనే తేడా లేకుండా మద్యం విక్రయిస్తుంటారు , బిల్ట్ షాపులు కిరాణం షాప్ ల ముసుగులో మద్యం విక్రయిస్తున్న , అధికారులు ఎందుకని పట్టించుకోవడంలేదు ???? అని మహిళలు అంటున్నారు.లేక????? తీసుకుంటూ వదిలేస్తున్నారా అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో అయితే వైన్స్ షాప్ లకు దీటుగా బెల్టు షాపులలో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. బెల్ట్ షాపులో ఎక్కువ డబ్బులకు అమ్ముతు మందు




బాబుల జేబుకు చిల్లులు పెడుతు బెల్ట్ బాబులు మాత్రం జేబులు నింపుకుంటున్నారు.ప్రతి రోజు రాత్రి అధిక సంఖ్యలో మందు విక్రయించి వాళ్ళ అడ్డాలకు తరలించి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. బెల్ట్ షాపుల గురించి సంబంధిత అధికారులు పట్టింకకోవడం లేదు , కాబట్టి జిల్లా కలెక్టర్ అయినా చర్యలు తీసుకొని, ఈ బెల్ట్ షాప్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని బోయినిపల్లి మండల ప్రజలు వేడుకుంటున్నారు.